## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 సంచిక : 02 శుక్రవారం, జూలై 26, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2


# మాది సంకల్ప బలం

## ఆరంభంలోనే కొన్ని చేసి చూపాం.. త్వరలో మిగతావీ చేసి చూపిస్తాం

**చిత్తశుద్ధి, సమర్థత, నిజాయతీ పునాదులుగా ముందుకు..**

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదకర స్థాయికి చేరింది**

**గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దుతూ ముందుకు సాగుతున్నామని వెల్లడి**

**కాంగ్రెస్ సర్కారు తొలి పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం**

**రూ.2,91,159 కోట్లతో బడ్జెట్**

**గంటా 45 నిమిషాల పాటు సుదీర్ఘంగా ప్రసంగం**



హైదరాబాద్: ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తామిచ్చిన హామీలను అమలు చేసి చూపాలన్న పట్టుదలతో ఉన్నామని.. ఆ దిశగానే రాష్ట్ర బడ్జెట్‌కు రూపకల్పన చేశామని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని రుణమాఫీ అమలుతో మరొక్కసారి రుజువైందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు, అర్హులకు రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్ల పథకం, అర్హులకు ఉచితంగా నెలకు 200 యూనిట్ల విద్యుత్ సరఫరా వంటి హామీలను ప్రభుత్వం ఏర్పడిన కొన్నిరోజుల్లోనే అమల్లోకి తెచ్చామని చెప్పారు. త్వరలోనే మిగతావీ చేసి చూపిస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి పూర్తిస్థాయి బడ్జెట్‌ను భట్టి విక్రమార్క గురువారం ఉదయం శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ.2,91,159 కోట్ల అంచనాతో ఈ బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ, గత ప్రభుత్వ తీరును విమర్శిస్తూ, శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులను వివరిస్తూ సుదీర్ఘంగా గంటా 45 నిమిషాల పాటు ప్రసంగించారు. భట్టి బడ్జెట్ ప్రసంగం వివరాలు ఆయన మాటల్లోనే..

"నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ మహాకవి దాశరథి వర్ణించిన తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన సోనియాగాంధీ ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వ తొలి పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు సంతోషిస్తున్నాను. పదేళ్ల అస్తవ్యస్త పాలనకు విజ్ఞతతో చరమగీతం

(మిగతా 2వ పేజీలో)

**గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలు, వైఫల్యాలను గుర్తించిన ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుని కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారు. మేం ఎన్నికల్లో ఏదో విధంగా గెలవాలనే ఉద్దేశంతో హామీలివ్వలేదు. ప్రజల గుండె చప్పుళ్లకు స్పందించి హామీలను ప్రజల ముందుంచాం. అవి అలవికానివంటూ ప్రతిపక్షాలు పదేపదే విమర్శిస్తున్నాయి. కానీ సంకల్పబలం, చిత్తశుద్ధి, సమర్థత, నిజాయతీలే పునాదులుగా నిర్మితమైన మా ప్రభుత్వానికి అలవికాని హామీలంటూ లేవని తొలి అడుగుతోనే నిరూపించాం.**

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



# పంట పొలాలు ఎండబెట్టారు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**రోజూ లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా పోతోంది..**

**కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టుగా చూపే ప్రయత్నం చేస్తున్నారు**

**పార్టీ నేతలతో కలసి ఎల్ఎండీ సందర్శన**

తిమ్మాపూర్(మానకొండూర్): ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని, ఈ ప్రాజెక్టుతో తెలంగాణను ధాన్యాగారంగా మార్చామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం ఆయన లోయర్ మానేరు (ఎల్ఎండీ) జలాశయాన్ని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ రాష్ట్ర నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జలాశయం వద్ద విలేకరులతో మాట్లాడారు. 8 నెలలుగా కాళేశ్వరం నుంచి నీరు ఎత్తిపోయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పంట పొలాలను ఎండబెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. కాళేశ్వరంలో ఏర్పడిన చిన్న లోపాన్ని సాకుగా చూపి, ఒక విఫల ప్రాజెక్టుగా చూపే ప్రయత్నం చేశారన్నారు. కాళేశ్వరం నుంచి రోజూ లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వృథాగా పోతున్నా లిఫ్టు చేయడం లేదన్నారు. ఈ ఏడాది కేవలం 45 శాతం వర్షపాతం మాత్రమే నమోదయిందని అధికారులు చెబుతున్నారని, అందుకే లోయర్ మానేరు డ్యాం, మిడ్ మానేరు సహా ఎండిపోయిన ప్రాజెక్టులను పరిశీలించేందుకే తాము పర్యటిస్తున్నట్లు


(మిగతా 2వ పేజీలో)




## ఏదైనా ఉంటే నాతో తేల్చుకోండి.. సామాన్యులపై కక్ష సాధింపు ఎందుకు?: వైఎస్ జగన్

**చంద్రబాబు అరాచక పాలనను నిలదీసిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్**

# పైశాచికానికి పరాకాష్ఠ



**ఐదేళ్లూ ఎమర్జెన్సీని మించిన చీకటి రోజులు'**

**శాంతిభద్రతలు మృగ్యం.. సర్వత్రా అరాచకపర్వం**

**ఉమ్మడి ఏపీలో నాపై బాబ్లీ కేసు ఒక్కటే**

**ఐదేళ్లలోనే 17 కేసులు పెట్టి పైశాచికానందం**

**జగన్ పాలనలో 300 మంది బీసీల హత్య**

**ఎస్సీలపై 10,377 నేరాలు, మహిళలపై 89,875**

**నాటి అక్రమ కేసులు, అణచివేతపై కమిషన్!**

**నాడు అక్రమ కేసులు పెట్టిన అధికారులను శిక్షిస్తాం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ**

**శాంతిభద్రతలపై శాసనసభలో శ్వేతపత్రం**

అమరావతి, జూలై 25 : ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు పడిన కష్టాలు.. ప్రతిపక్షాలు ఎదుర్కొన్న హింసా రాజకీయాలు.. బాధితులే నిందితులైన ప్రభుత్వ టెర్రరిజాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో ఆవిష్కరించారు. కట్టుతప్పిన శాంతి భద్రతలు, హత్యలు, అత్యాచారాలు, బెదిరింపులు, గంజాయి, డ్రగ్స్ దిగుమతితో ఆంధ్రప్రదేశ్ ఎంత నష్టపోయిందో వివరించారు. శాంతి భద్రతల విషయంలో నూతన అధ్యాయం ప్రారంభించబోతున్నామని చంద్రబాబు వెల్లడించారు. జగన్ హయాంలో జరిగిన అరాచకాలపై గురువారం అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశారు. శాంతి భద్రతలను టీడీపీ కూటమి ప్రభుత్వం ఎలా పరిరక్షిస్తుందో వివరించారు. గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొడతామన్నారు. జగన్ హయాంలో జరిగిన టీడీపీ నేతల హత్యల ప్రస్తావన వచ్చినప్పుడల్లా చంద్రబాబు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. 2019-24 మధ్య స్టేట్ టెర్రరిజం చూశామని, ఎమర్జెన్సీ కన్నా దారుణమైన చీకటి పాలనతో అన్ని వర్గాలూ ఇబ్బంది పడ్డాయన్నారు. పోలీసులను చెప్పుచేతల్లో పెట్టుకుని ప్రజాస్వామ్యంపై

(మిగతా 2వ పేజీలో)



# రాష్ట్రాలకే మైనింగ్ ట్యాక్స్ రాయల్టీ: సుప్రీం

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే మైనింగ్ పై రాయల్టీ పొందే హక్కు విషయమై సుప్రీంకోర్టు నేడు(గురువారం) చారిత్రక తీర్పు వెలువరించింది. ఖనిజాలు కలిగిన భూములపై రాయల్టీని విధించే హక్కు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకే ఉందన్న వాదనను సుప్రీంకోర్టు సమర్థించింది. వివిధ రాష్ట్రాల్లో మైనింగ్ కంపెనీల నుంచి రాయల్టీ వసూలు చేసుకునే హక్కు కేంద్ర, రాష్ట్రాల్లో ఎవరికి ఉందన్న అంశంపై దాఖలైన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ జరిపిన సుప్రీంకోర్టు తన తీర్పును వెల్లడించింది. సుప్రీంకోర్టులో సీజే డీవై చంద్రచూడ్ సారథ్యంలోని ధర్మాసనం 8:1 మెజార్టీతో ఈ తీర్పు

(మిగతా 2వ పేజీలో)



# పంట పొలాలు ఎండబెట్టారు

తెలిపారు. 10 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకొని మేడిగడ్డ ఠీవిగా నిలబడి ఉందని వివరించారు. లక్షలాది మంది రైతుల ప్రయోజనాలను రేవంత్‌రెడ్డి పణంగా పెట్టి, పంట పొలాలను ఎండబెడుతున్నారని ఆరోపించారు. ఎల్ఎండీ, అన్నపూర్ణ రిజర్వాయర్, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ నింపితే రైతుల్లో భరోసా ఏర్పడుతుందని పేర్కొన్నారు. నీరు ఉన్నప్పుడు కాళేశ్వరం ద్వారా ప్రాజెక్టులు నింపకుండా, రేపు వర్షం పడలేదనే సాకు చూపెడతారని అన్నారు. 40 వేల క్యూసెక్కుల ప్రవాహం దాటితే కన్నెపల్లి నుంచి నీటిని లిఫ్ట్ చేసుకోవచ్చన్నారు. ఇప్పుడు అక్కడ పది లక్షల క్యూసెక్కుల నీరు కిందకు వెళుతోందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ద్వారా ప్రాజెక్టులు నింపాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు రాకపోవడం వల్లే నీరు లిఫ్ట్ చేయడం లేదని అధికారులు చెబుతున్నారని, కన్నెపల్లి దగ్గర పంపు ఆన్ చేస్తే రిజర్వాయర్లు అన్నీ నిండుతాయని అన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నింపితే రైతుల అవసరాలతో పాటు హైదరాబాద్ సహా ఇతర జిల్లాల తాగునీటి అవసరాలు తీరుతాయని వెల్లడించారు. కేసీఆర్‌ను బద్నాం చేయాలని ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ చేసిన కుట్రలు ప్రజలు గమనిస్తున్నారన్నారు.

**మేడిగడ్డపై తప్పుడు ప్రచారం**

మేడిగడ్డ మేడిపండు అని ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఎండుతున్న ప్రాజెక్టులు, రైతుల బాధలను శాసనసభలో ప్రస్తావిస్తామని తెలిపారు. కేసీఆర్ ఆదేశాలతో, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సూచనతో ప్రాజెక్టుల సందర్శనకు వచ్చామని వివరించారు. ఎన్నికలు ముగిసినందున రాజకీయాలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. కాగా, కేటీఆర్‌తో పాటు ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాత్రి రామగుండంలోనే బస చేశారు. శుక్రవారం కన్నెపల్లి, మేడిగడ్డను సందర్శిస్తామని తెలిపారు.

**మల్లారెడ్డిపై సెటైర్లు**

మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సరదాగా సెటైర్లు వేశారు. ఎల్ఎండీ గేట్ల సమీపంలోని గెస్ట్ హౌస్ వద్ద మీడియాతో మాట్లాడుతుండగా సోషల్ మీడియా స్టార్ ఉండగా తాము మాట్లాడలేమంటూ కేటీఆర్ చమత్కరించారు. మాజీ మంత్రులు సబిత, నిరంజన్‌రెడ్డి సైతం తామందరికన్నా మల్లారెడ్డి స్టేట్ ఫిగర్ అంటూ సెటైర్లు వేశారు.

# రాష్ట్రాలకే మైనింగ్ ట్యాక్స్ రాయల్టీ: సుప్రీం

వెలువరించింది. ఈ నేపథ్యంలో ఖనిజ సంపద అధికంగా ఉన్న ఒడిశా, జార?ండ్, బెంగాల్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలకు ప్రయోజనం కలగబోతోంది. రాయల్టీ అనేది పన్నుతో సమానమైనది కాదని న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న అభిప్రాయపడ్డారు. అయితే ఖనిజ హక్కులపై పన్ను విధించే విషయంలో ఆయా రాష్ట్రాలకు అనుమతి కల్పిస్తే వివిధ రాష్ట్రాల మధ్య అనారోగ్యకరమైన పోటీ ఏర్పడుతుందని అన్నారు. ఇది మార్కెట్ దోపిడీకి దారితీయవచ్చని అభిప్రాయపడ్డారు. గనులు, ఖనిజాల అభివృద్ధి, నియంత్రణ చట్టంలో మైనింగ్ పై రాష్ట్రాలు పన్ను విధించకుండా అడ్డుకునే అధికారం పార్లమెంట్ కు లేదని సుప్రీంకోర్టు ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. కాగా, మిగిలిన 8 మంది న్యాయమూర్తుల తరఫున సీజేఐ తీర్పును చదివి వినిపించారు. ఈ మెజారిటీ తీర్పు ప్రకారం.. రాజ్యాంగంలోని రెండో జాబితాలో ఉన్న ఎంట్రీ 49 (ఆర్టికల్ 246) మేరకు భూములు, భవనాలు, గనులు, క్వారీలపై రాష్ట్ర శాసనసభ పన్ను విధించవచ్చు. ఉత్పత్తి అయ్యే ఖనిజాల పరిమాణం ఆధారంగా పన్ను నిర్ణయించవచ్చు. రాజ్యాంగంలోని తొలి జాబితాలో ఉన్న ఎంట్రీ 54 పరిధిలోని ఖనిజాల హక్కులపై పన్ను విధించే చట్టబద్ధ అధికారం పార్లమెంటుకు లేదు. ఖనిజాలపై ఆయా సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించే రాయల్టీ.. పన్ను కాదు. అయితే, ఖనిజాల హక్కులకు సంబంధించి పన్నులు విధించే రాష్ట్రాల మీద పార్లమెంటు ఏవైనా పరిమితుల్ని నిర్దేశించవచ్చు. రాజ్యాంగంలోని రెండో జాబితాలో ఉన్న ఎంట్రీ 50 ప్రకారం, ఆ పరిమితులు.. ఆంక్షలు, షరతులు, నిబంధనలు, మొత్తంగా నిషేధం కూడా కావచ్చు. దేశంలో ఖనిజాభివృద్ధికి సంబంధించి పార్లమెంటు చేసే చట్టాలకు లోబడే ఏవైనా పన్నులు విధించాలని ఎంట్రీ 50 చెబుతోంది.

**ఆ తీర్పు సరైనది కాదు**

రాయల్టీని పన్నుగా పేర్కొంటూ 1989లో ఏడుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు సరైనది కాదని మెజారిటీ తీర్పు పేర్కొంది. మైనింగ్ లీజు తీసుకున్న సంస్థ కాంట్రాక్టు ప్రకారం చెల్లించే రాయల్టీ.. పన్ను వంటిది కాదని తెలిపింది. కాబట్టి, 1989లో ఇండియన్ సిమెంట్స్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేస్తున్నామని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే సీజేఐ తమ తీర్పులో.. గనులు, ఖనిజాల అభివృద్ధి, నియంత్రణ చట్టాన్ని (ఎంఎండీఆర్ఏ) ప్రస్తావించారు. ఖనిజాలు, ఖనిజ అభివృద్ధిపై పన్ను విధించకుండా ఈ చట్టంలో ఎటువంటి ఆంక్షలు లేవని గుర్తు చేశారు. అలాగే, ఈ చట్టం ప్రకారం రాయల్టీ.. పన్ను కాదని తెలిపారు. గనులు, ఖనిజాలు, ఖనిజాలతో కూడిన భూములపై పన్ను విధించే చట్టబద్ధమైన అధికారం రాష్ట్రాలకు ఉందని పేర్కొన్నారు. ధర్మాసనంలో జస్టిస్ చంద్రచూడ్‌తోపాటు జస్టిసలు రిషికేశ్ రాయ్, అభయ్ ఓకా, జేబీ పార్దీవాలా, మనోజ్ మిశ్రా, ఉజ్వల్ భుయాన్, సతీశ్‌చంద్ర శర్మ, అగస్టిన్ జార్జ్ మాసి, నాగరత్న ఉన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 27 నుంచి ఈ వివాదాస్పద అంశంపై సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించింది.

**నేపథ్యం ఇదీ..**

ఈ కేసుకు సంబంధించిన పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడులో గతంలో ఓ మైనింగ్ లీజు పొందిన ఇండియా సిమెంట్స్ కంపెనీ ఆ రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ చెల్లిస్తూ వచ్చింది. అయితే, రాయల్టీతోపాటు సెస్ కూడా చెల్లించాలని తమిళనాడు ప్రభుత్వం ఆదేశించటంతో ఇండియా సిమెంట్స్ కంపెనీ మద్రాస్ హైకోర్టులో ఆ ఆదేశాల్ని సవాల్ చేసింది. రాయల్టీపై సెస్సు అనేది పన్ను వంటిదేనని, ఈ విధంగా పన్ను విధించటం రాష్ట్ర పరిధిలో లేని అంశమని కోర్టులో వాదించింది. సెస్సు అనేది ల్యాండ్ రెవెన్యూలో భాగమని, దానిని విధించే అధికారం తమకు ఉందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరటంతో 1989లో ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం.. ఇండియా సిమెంట్స్‌కు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఎంఎండీఆర్ఏ ప్రకారం రాష్ట్రాలు మైనింగ్ మీద రాయల్టీ తీసుకోవచ్చుగానీ, అదనంగా పన్ను విధించలేవని, ఆ అధికారం కేంద్రానికి మాత్రమే ఉంద ని పేర్కొంది. రాయల్టీని కూడా పన్నుగా పరిగణించవచ్చని తెలిపింది. అయితే, 2004లో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, కేశోరామ్ ఇండస్ట్రీస్ కేసులో ఐదుగురు సభ్యుల సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం.. 1989 నాటి తీర్పులో ఒక టైపింగ్ పొరపాటు దొర్లిందని పేర్కొంది.

# మాది సంకల్ప బలం

పాడిన తెలంగాణ ప్రజానీకానికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు.



**వామనావతారంలా పెరిగిన అప్పులు..**

తెలంగాణ ఏర్పాటైన తర్వాత దశాబ్దకాలంలో రాష్ట్ర పురోభివృద్ధి ఆశించిన మేరకు జరగలేదు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తామని వట్టి ఉత్తర కుమార ప్రగల్భాలు పలికిన గత ప్రభుత్వ పాలకులు.. అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమయ్యారు. ప్రజల సంక్షేమం సన్నగిల్లింది, అభివృద్ధి అడుగంటింది, రాష్ట్రం అప్పుల పాలైంది. రాష్ట్ర ఆవిర్భావ సమయానికి ఉన్న రూ.75,577 కోట్ల అప్పు.. 2023 డిసెంబర్ నాటికి వామనావతారంలా పెరిగి పెరిగి రూ.6,71,757 కోట్లకు చేరింది. సాగునీటి ప్రాజెక్టులు ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోతున్నాయి. నీళ్లను ఏ కాలువల ద్వారా పారించాలన్న ధ్యేయంతో కాకుండా.. అవినీతి సొమ్మును ఏ కాలువల ద్వారా ప్రవహింపచేయాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వం పనిచేసింది.

ఓ వైపు అప్పులు, మరోవైపు పేరుకుపోయిన బిల్లులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాద స్థాయికి చేరుకుంది. ఇప్పుడు మా ప్రభుత్వం తగిన దిద్దుబాటు చర్యలను చేపట్టడంతోపాటు మరింత మేలైన ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలనే కృత నిశ్చయంతో ఉంది. తలకు మించిన రుణభారం ఉన్నప్పటికీ దుబారా ఖర్చులు కట్టడి చేసి, ఆర్థిక క్రమశిక్షణతో పాలన ప్రారంభించాం. ఈ సంవత్సరం మార్చి నుంచి ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు క్రమం తప్పకుండా ప్రతి నెలా ఒకటో తారీఖున జీతాలు/పెన్షన్లు చెల్లించేలా చర్యలు తీసుకున్నాం.

**అప్పులు తీరుస్తూ.. సంక్షేమం పాటిస్తూ..**

రాష్ట్రానికి డిసెంబర్ నాటికి రూ.6,71,757 కోట్లు అప్పులు ఉన్నట్టు తేలింది. మా ప్రభుత్వం వచ్చాక రూ.35,118 కోట్ల రుణాలు తీసుకోగా.. గత ప్రభుత్వం తాలూకు రూ.42,892 కోట్ల రుణాలు, వడ్డీలు చెల్లించాం. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనం. ఇదే సమయంలో సంక్షేమాన్ని విస్మరించలేదు. డిసెంబర్ నుంచి ఇప్పటివరకు రూ.34,579 కోట్లను వివిధ పథకాలపై ఖర్చు చేశాం. మూలధన వ్యయానికి అదనంగా రూ.19,456 కోట్లు ఖర్చు చేశాం. గత దశాబ్దకాలంలో ఉద్యోగ నియామకాలు సరిగా జరగక నిరుద్యోగ యువత కలలు కల్లలయ్యాయి. అక్రమాలు, పేపర్ లీకేజీలు, అసమర్థ పరీక్ష నిర్వహణతో యువతకు ఉద్యోగాలు అందని పరిస్థితి ఏర్పడింది. దాన్ని సరిదిద్ది నియామక ప్రక్రియలో పారదర్శకత తీసుకొచ్చే చర్యలను మా ప్రభుత్వం ప్రారంభించింది. ఇప్పటికే 31,768 ఉద్యోగ నియామక పత్రాలను అందజేశాం.

**జాతీయ వృద్ధిరేటుకన్నా వెనుకబడ్డాం..**

2023-24లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 3.2 శాతం వృద్ధి చెందితే.. మన దేశ ఆర్థిక వ్యవస్థ 7.6 శాతం, తెలంగాణ 7.4 శాతం వృద్ధిని నమోదు చేశాయి. అంటే గత ఏడాది జాతీయ వృద్ధిరేటు కన్నా తెలంగాణ వృద్ధిరేటు తక్కువ. 2023%-%24లో తెలంగాణ జీఎస్‌డీపీ ప్రస్తుత ధరల ఆధారంగా లెక్కిస్తే రూ.14,63,963 కోట్లు. గత సంవత్సరంతో పోలిస్తే 11.9 శాతం వృద్ధి నమోదైంది. జాతీయ స్థాయిలో ఈ వృద్ధి రేటు 9.1 శాతం. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ వృద్ధితో పోల్చినప్పుడు ఖర్చుల కోసం రుణాలపై భారీగా ఆధారపడిందన్న విషయం స్పష్టమవుతోంది. ఇటువంటి పరిస్థితి ఆర్థిక సుస్థిరతకు ప్రమాదం కలిగించే అవకాశం ఉంది. ఆదాయాన్ని మించి రుణం నిరంతరంగా పెరుగుతూ వచ్చింది. కఠిన ఆర్థిక సంస్కరణలు తీసుకురాని పక్షంలో తెలంగాణ ఆర్థిక పరిస్థితి ప్రమాదంలో పడుతుంది.

**జిల్లాల మధ్య ఆదాయ అంతరాలు..**

2023%-%24లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,47,299. జాతీయ తలసరి ఆదాయం రూ.1,83,236తో పోల్చితే తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,64,063 ఎక్కువ. అదే సమయంలో తలసరి ఆదాయ స్థాయిల్లో జిల్లాల మధ్య తీవ్రమైన అంతరం ఉంది. ఉదాహరణకు రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ.9,46,862 అయితే.. వికారాబాద్ జిల్లా తలసరి ఆదాయం రూ.1,80,241 మాత్రమే. అంటే జిల్లాల మధ్య ఆర్థికాభివృద్ధి సమాన స్థాయిలో లేదని స్పష్టమవుతోంది.." అని భట్టి పేర్కొన్నారు. అనంతరం వివిధ శాఖలు, పథకాల వారీగా బడ్జెట్ కేటాయింపులను వెల్లడించారు.

# ఏదైనా ఉంటే నాతో తేల్చుకోండి..

# సామాన్యులపై కక్ష సాధింపు ఎందుకు?: వైఎస్ జగన్

## చంద్రబాబు అరాచక పాలనను నిలదీసిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్




అమరావతి: 'ఏదైనా ఉంటే నాతో తేల్చుకోవాలి.. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, సానుభూతిపరులు, మీకు ఓట్లు వేయని సామాన్య ప్రజలపై ఎందుకు దాడులు చేస్తున్నారు? ఇది మానవత్వం అనిపించుకుంటుందా?' అని చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. 'కోపం ఉంటే నాపై చూపండి.. నన్ను చంపాలనుకుంటే చంపేయండి.. నాపై ఉన్న కోపాన్ని అమాయకులపై ఎందుకు చూపిస్తారు?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి సాగిస్తున్న నరమేధాన్ని యావత్ దేశానికి చాటి చెప్పేలా బుధవారం ఢిల్లీలో వైఎస్ జగన్ భారీ ఎత్తున ధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలు జాతీయ మీడియా ఛానల్స్ ప్రతినిధులు వైఎస్ జగన్‌ను ఇంటర్వ్యూ చేశారు. ఎన్డీటీవీ ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ ఇంటర్వ్యూలో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

**రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం సాగిస్తున్న దారుణకాండను నిరసిస్తూ మీరు చేస్తున్న ధర్నాకు సంఘీభావం తెలిపేందుకు సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ వచ్చారు. ఆయన ఇండియా కూటమిలో భాగస్వామి. ఆయన మీకు సంఘీభావం తెలపడాన్ని బట్టి చూస్తే రాజకీయ పునరేకీకరణ జరుగుతోందని అనుకోవచ్చా?**

వైఎస్ జగన్: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి హత్యలు, హత్యాయత్నాలు, దాడులు, ఆస్తుల విధ్వంసాలు యథేచ్ఛగా కొనసాగిస్తోంది. సీఎం చంద్రబాబు కుమారుడు లోకేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ బుక్ పేరుతో హోర్డింగ్‌లు పెట్టి.. ఆ హోర్డింగ్‌ల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారుల పేర్లు ప్రచురించి.. టీడీపీ శ్రేణులను దాడులకు పురిగొల్పుతున్నారు. ఆ దాడుల పట్ల చూసీ చూడనట్లు వ్యవహరించాలని పోలీసు అధికారులను ఆదేశిస్తున్నారు.

దాంతో టీడీపీ శ్రేణులు పెట్రేగిపోయి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, సానుభూతిపరులు, టీడీపీ కూటమికి ఓటు వేయని ప్రజలపై దాడులు చేస్తున్నాయి. హత్యలు చేస్తున్నాయి.. హత్యాయత్నాలకు తెగబడుతున్నాయి.. వాటికి సంబంధించి వీడియోలు, ఫొటోలు.. తదితర సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పైగా బాధితులపైనే అక్రమ కేసులు బనాయిస్తున్నారు. నాగరిక సమాజం ఖండించాల్సిన ఈ దారుణకాండను యావత్ దేశం దృష్టికి తీసుకురావాలనే ఈ ధర్నా నిర్వహిస్తున్నాం. టీడీపీ కూటమి ప్రభుత్వ హత్య, హత్యాయత్నాలు, దాడులకు సంబంధించి వీడియో, ఫొటోలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశాం. దీన్ని సందర్శించాలని అన్ని రాజకీయ పార్టీలనూ ఆహ్వానించాం. సమాజ్‌వాదీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌నూ ఆహ్వానించాం.

# పైశాచికానికి పరాకాష్ఠ

గొడ్డలి పోటు వేసిన జగన్ లాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉంటే ప్రమాదకరన్నారు. "అలిపిరిలో క్లైమోర్‌మైన్ల పేలుళ్లకు భయపడని నేను ఇదే సభలో కన్నీరు పెట్టుకోలేదా? పల్నాడు చంద్రయ్య పాడె మోయడాన్ని మర్చిపోతానా? పవన్ కల్యాణ్ వ్యక్తిత్వ హననానికి గురికాలేదా? అన్నింటికీ చట్టపరంగా సమాధానం చెప్పే బాధ్యత ప్రభుత్వానిది. కార్యకర్తల ఒత్తిళ్లతో మీరెవ్వరూ ప్రతీకార దాడులకు దిగొద్దు" అంటూ ఎమ్మెల్యేలకు సూచించారు. ప్రజలు అధికారం ఇచ్చింది ప్రతీకారం తీర్చుకోవడానికి కాదని స్పష్టం చేశారు. అయితే తప్పు చేసిన వారిని వదిలేస్తే అది ప్రభుత్వ అసమర్థత అవుతుందని.. ఏకపక్ష అధికారులు, రెచ్చిపోయి నేరాలు చేసిన వారిని చట్టపరంగా శిక్షించడంలో రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఇంకా ఏమన్నారంటే..

**రాజకీయ అరాచకం**

"ఐదేళ్లు స్టేట్ టెర్రరిజాన్ని కొనసాగించిన వైసీపీ ప్రభుత్వం వేలాది తప్పుడు కేసులు పెట్టింది. ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష నేతలు, న్యాయమూర్తులు, మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరినీ వేధించింది. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, పి. నారాయణను వేధించారు. పులివెందులలో అత్యాచారం, హత్యకు గురైన దళిత మహిళ విషయంలో నిరసన తెలిపారని ఎస్సీ వర్గానికి చెందిన అనిత, ఎం.ఎస.రాజుపైనే అట్రాసిటీ కేసులు పెట్టారు. ఫర్నిచర్ కోసం మాజీ స్పీకరు కోడెల శివప్రసాద్‌ను వేధించి పొట్టన బెట్టుకున్న జగన్ ఇంట్లో ఇప్పటికీ ప్రభుత్వ ఫర్నిచర్ ఉంది. సొంత పార్టీ ఎంపీ రఘురామరాజుపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి ఆ దృశ్యాలను జగన్ వీడియో ద్వారా చూసి పైశాచికానందం పొందారు. ఉమ్మడి రాష్ట్రంలో నాపై బాబ్లీ ప్రాజెక్టు కోసం పోరాడిన కేసు ఒక్కటే ఉండేది. జగన్ కక్షపూరితంగా 17 కేసులు పెట్టించారు. అంగళ్లు, పుంగనూరులో నాపై పలు కేసులు పెట్టించి 700మంది టీడీపీ కార్యకర్తల్ని నిందితులుగా చేర్చి అన్యాయంగా జైల్లో పెట్టించారు. తోట చంద్రయ్య, కంచర్ల జాలయ్య, నందం సుబ్బయ్య, ప్రకాశంలో మునిస్వామి....ఇలా ఎందరో టీడీపీ కార్యకర్తలను పొట్టన బెట్టుకున్నారు. మా ఇంటిపైకి వచ్చిన వైసీపీ ఎమ్మెల్యే జోగి రమేశ్‌కు మంత్రి పదవి ఇచ్చి తన నైజమేంటో జగన్ తెలియజేశారు. టీడీపీ, జనసేన కార్యాలయాలపై దాడులు చేసిన వైసీపీ మూకలను అరెస్టు చేయలేదు. ఇప్పుడు దానిపై చర్యలు ప్రారంభమయ్యాయి. కొందరు పోలీసులను అనుకూలంగా మార్చుకుని జగన్ అరాచకాలు చేయించారు. సహకరించని పోలీసులను వీఆర్‌లో ఉంచారు. ఏబీ వెంకటేశ్వరరావు వంటి వారిని కక్షపూరితంగా వేధించారు. ఏబీఎన్ చానెల్ ప్రసారం కాకుండా నిషేధించారు. రామోజీరావుపై కేసులు పెట్టారు. పలు మీడియా సంస్థలు, పాత్రికేయులను వేధించారు. మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్‌ను పోలీసులతో కొట్టించి వైసీపీ ప్రభుత్వం బలి తీసుకుంది. డ్రైవర్ సుబ్రమణ్యంను ఆ పార్టీ ఎమ్మెల్సీ చంపేసి శవాన్ని ఇంటికి పార్శిల్ పంపారు. ఇసుక అక్రమాలను ప్రశ్నించిన యువకుడికి పోలీసుస్టేషన్లో శిరోముండనం చేయించారు. గిరిజన మహిళను ట్రాక్టర్‌తో తొక్కించి చంపేశారు. సొంత సోదరి మానాన్ని కాపాడుకునే క్రమంలో అల్లరి మూకల చేతిలో అమర్నాథ్ గౌడ్ అగ్నికి ఆహుతయ్యాడు. అవినీతిని ప్రశ్నించిన నందం సుబ్బయ్యను పొద్దుటూరులో పొట్టన బెట్టుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎస్సీలపై 10,377నేరాలు జరిగితే.. 300మంది బీసీలు హత్యకు గురయ్యారు. అబ్దుల్ సలామ్ కుటుంబం నంద్యాలలో ఆత్మహత్యకు వైసీపీ నేతలే కారణం. మదనపల్లెలో మిస్బాకు మొదటి ర్యాంకు వస్తే తట్టుకోలేని వైసీపీ నేత వేధింపుల వల్ల ఆ బాలిక ఆత్మహత్యకు పాల్పడింది"

**ఇక గుడి, సమాజం పదిలమే..**

"రాజధానికి భూములిచ్చిన పాపానికి అమరావతి రైతులపై నాడు 269 కేసులు పెట్టారు. టీడీపీ, జనసేన, బీజేపీ, వామపక్షాలతోపాటు సొంత చెల్లెలు షర్మిలపైనా కేసులు పెట్టించిన ఘనుడు జగన్. సోషల్ మీడియాలో వంగలపూడి అనిత, ఆదిరెడ్డి భవాని, గౌతు శిరీష అసభ్యకరమైన ట్రోలింగ్‌ను ఆనాడు ఎదుర్కొన్నారు. ఇప్పుడు అందుకు తావు లేదు. సోషల్ మీడియాపై నిఘా పెట్టి హద్దుమీరే వారికి తగిన బుద్ధి చెబుతాం. జగన్ పాలనలో అరసవెల్లి, అంతర్వేది ఇతర ఆలయాలకు రక్షణ లేదు. కూటమి ప్రభుత్వంలో అన్ని మతాల ఆలయాలకు పూర్తి రక్షణ ఉంటుంది" "ఎన్నికల్లో లబ్ధి కోసం సొంత చిన్నాన్న వివేకానంద రెడ్డిపై గొడ్డలి పోటు వేసి సొంత మీడియాలో గుండెపోటు అని మాజీ సీఎం ప్రచారం చేయించారు. మరోసారి ప్రజల్ని మభ్యపెట్టేందుకు గులక రాయి డ్రామా ఆడారు. కోడికత్తి కేసులో దళిత యువకుడిని, గులక రాయి కేసులో అన్యాయంగా బీసీ మైనర్‌ను వేధించారు. బాబాయ్ హత్య విషయంలో మాత్రం నిందితుడైన ఎంపీ అవినాశ్‌రెడ్డిని రక్షించారు. శాంతి భద్రతల అంశంపై బడ్జెట్ సమావేశాల్లో మరోమారు సుదీర్ఘంగా చర్చిద్దాం. పవన్ కల్యాణ్ సూచన మేరకు రోజంతా చర్చ పెడతాం. రానున్న రోజుల్లో పోలీసుశాఖ ప్రవర్తనలో మార్పు తీసుకొచ్చి టెక్నాలజీకి పెద్దపీట వేసి నేరస్థుల్లో భయం పుట్టిస్తాం."

**జగన్.. ఎస్కోబార్ ఇద్దరూ ఒక్కటే..**

"నా రాజకీయ చరిత్రలో జగన్ లాంటి వ్యక్తిని చూడలేదు. ప్రపంచంలో ఇలాంటి వ్యక్తి ఒక్కరే ఉన్నారు. అతడు కొలంబియాకు చెందిన ఎస్కోబార్ అనే డ్రగ్ డీలర్. ఎస్కోబార్ రాజకీయాల్లోకి ప్రవేశించి ఏకంగా డ్రగ్ కారిడార్లు ఏర్పాటు చేశాడు. అమెరికా అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తే ఎంపీగా గెలిచి సొంత జైలు నిర్మించుకుని అందులో ఉన్నాడు.. జైలు నుంచి తప్పించుకుని వచ్చి కొలంబియా న్యాయ మంత్రిని హత్య చేశాడు.. ఆ దేశ సుప్రీం కోర్టుపై దాడిచేసి 11మంది జడ్జీలను చంపేశాడు. ఆ తర్వాత తన పాపాలకు తగిన శిక్ష ప్రజల చేతిలో అనుభవించాడు. రాజకీయాల్లో ఎవరున్నా పర్లేదు కానీ ఎస్కోబార్, జగన్ లాంటి వారు ఉండకూడదు" అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

## గరీబ్ కళ్యాణ్ యోజన పథకం

## 5 ఏళ్లు పొడగింపు పై బిజెపి నాయకులు హరీష్ హర్షం.



సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జన సముద్రం ప్రతినిధి:- కథనం 25 జులై. ఝరసంగం:- మండల పరిధిలో గత రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం 2024 పార్లమెంట్ ఎన్నికల అనంతరం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెడుతూ దేశ వ్యాప్తంగా గరీబ్ కళ్యాణ యోజన కింద మరో ఐదు సంవత్సరాలు ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమం, యధావిధిగా సాగుతుంది అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, ప్రకటించడంపై బిజెపి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ హరీష్ పాటిల్ హర్షం వ్యక్తం చేస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా బిజెపి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ హరీష్ పాటిల్ మాట్లాడుతూ కరోనా మమ్మారితో ప్రపంచ దేశాలే గడగడలాడిపోయిన సమయంలో దేశ ప్రధానమంత్రి మోడీ రేషన్ బియ్యాన్ని ప్రజలకు ఉచితంగా అందించి ఆదుకున్న విషయాన్ని గుర్తుచేస్తూ అదే పథకం మరో ఐదేళ్లు పొడిగించి నిరుపేదలకు అండగా నిలిచినందుకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## బాలానగర్ DCP కార్యాలయం నందు తన పరిది లోని 8 పోలీసు స్టేషన్ SHO మరియు వారి సిబ్బంది తో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:25)నెలవారీ సమీక్షా సమావేశంలో ఈ రోజు బాలానగర్ సురేష్ కుమార్ ఐపిఎస్ గారు బాలానగర్ %ణజూ% కార్యాలయం నందు తన పరిది లోని 8 పోలీసు స్టేషన్ %ూనూ% మరియు వారి సిబ్బంది తో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా %ణజూ% గ్రేవ్ క్రైస్ మీద రివ్యూ మరియు చీటింగ్ , ల్యాండ్ కేసులు ఎకామిక్ అఫెన్స్ఎస్ మీద రివ్యూ , ఎస్ఐ ల వారిగా ఉన్న కేసు ల గురించి నాన్ బెయిల్ వారింట్ల గురించి ,సస్పెక్ట్ షీట్ హిస్టరీ షీట్స్ గురించి, పెండింగ్ లో ఉన్న కేసు ల గురుంచి కులాంశంగా చర్చించి దిశ నిర్దేశం చేయడం జరిగింది. అంతే కాకుండా వచ్చే బోనాల సందర్భంగా కూడా ప్రజలతో మమేకమై వారితో కలిసి బోనాల పండుగ ప్రసాతంగా జరపవలసిందిగా ఆదేశాలు జారీచేశారు.కమ్యూనిటీ పోలీస్ లో భాగంగా నిశేదిత గుట్కా, మత్తు పదార్థాలు సైబర్ క్రైమ్ అవేర్నెస్ వంటి వాటి పై కాలేజ్ లు కమ్యూనిటీ ల లో యాంటీ డ్రగ్స్ టీమ్స్ ఏర్పాటు చేయవలసింది గా సెక్టార్ ఎస్ఐ లకి ఆదేశాలు ఇవడం జరిగింది . ఈ కార్యక్రమంలో సత్యనారాయణ , బాలానగర్ హనుమంతరావు , కూకట్ పల్లి ACP శ్రీనివాస్ అన్ని స్టేషన్ SHO లు SI లు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు .



## విధినిర్వహణ లో చలానాల రాయటమే కాదు.. అవసరం ఉంటే చలించి పోతామాని నిరూపించారు ఆల్వాల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి.

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:25) బుధవారం సాయంత్రం సుచిత్ర చౌరస్తా వద్ద రాంగ్ రూట్ లో వచ్చే ప్రయాణికులకు ఆల్వాల్ ట్రాఫిక్ సిబ్బంది చలానాలు వేస్తున్నారు. అటుగా వచ్చిన జొమాటో డెలివరీ బాయ్ పోలీసులను చుసి తప్పించుకునేందుకు హడావుడిగా వెళ్తూ మరో వాహన దారుడుని డి కొట్టాడు. ఆ దాటికి కింద పడిపోయిన వాహనాదరుడు నొప్పి తో ఇబ్బంది పడుతుంటే చూసి చలించి పోయిన ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి మానవత్వం తో ఆ వ్యక్తిని తన దైన శైలి లో ఓదార్పు అందించడం అభినందనీయం. తాను ఓ ఉన్నత స్థాయిలో ఉండి కూడా నేను మనిషినే అనే విధంగా ఆ వాహన దారుడిని నొప్పిగా ఉందా అంటూ కాలిని నొక్కుతూ, హాస్పిటల్ కు వెళదాం పదండీ అంటూ మాన వత్వం చాటారు. ఇది చూసిన పలువురు వాహనదారులు ఏసీపీ విధులకు హ్యాట్సాఫ్ తెలిపారు.



## తీజ్ వేడుకలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్

దామరచర్ల మండలం.జులై 25.(జనసముద్రం న్యూస్):

దామరచర్ల మండల పరిధిలోని గోన్య తండా గ్రామంలో గిరిజన మహిళలు పవిత్రంగా భావించే తీజ్ పండుగ వేడుకల లో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు,వారిని గ్రామస్తులు మరియు స్థానిక నాయకులు సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు,అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్,తారా సింగ్,భీమా నాయక్,నాగ,రామ్ సింగ్,హరి నాయక్,గిరిజన మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జులై 25: గురువారం రోజు హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు అధ్యక్షతన బిజెపి పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. బిజెపి జెండా ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి వందేమాతరం గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలో నెలకొన్న సమస్యలపై రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ... దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం సుస్థిర పాలన అందిస్తుందని అన్నారు. బండి సంజయ్ కుమార్ గారి గెలుపు కోసం కృషిచేసిన కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యకర్తలందరూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కష్టపడి పని చేసి ఎన్నికలో అత్యధిక సీట్లు గెలిపించుకోవాలని కోరారు.మీ గెలుపు కోసం మేమందరం మీ వెంటనే ఉంటామని అన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గారు రాబోయే మున్సిపల్ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంకల్పించి మాకు సూచనలు పంపించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ ల ను వెంటనే అమలు చేయాలని, దళితబందు రెండోవ విడత వెంటనే విడుదల చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జెల్ల సుధాకర్, సీనియర్




నాయకులు, మెరుగు రాజిరెడ్డి,కేసరి శేషయ్య గారు,నల్ల సుమన్, గూడూరు రాంరెడ్డి,గూడూరు మల్లారెడ్డి,పోతుల సంజీవ్,పల్లె వీరయ్య, తుర్పాటి రాజు,మరియు పట్టణ కమిటీ నాయకులు , శక్తి కేంద్ర ఇంచార్జ్ లు, వివిధ మోర్చా అధ్యక్షులు, భూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనటం జరిగింది..

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

### శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి 200 కోట్లు కేటాయించాలి

### పి.డి ఎస్.యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణాప్రతాప్.

(జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్)తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యా రంగానికి 7.31% నిధులు కేటాయించడం సిగ్గుచేటని పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాటి రానా ప్రతాప్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి మాట్లాడిన కూడా, మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చిన వీటిని పట్టించుకోకుండా ఏకపక్షంగా విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఉస్మానియా యూనివర్సిటీని పూర్తిస్థాయి ప్రక్షాళన చేయడానికి సుమారు 500 కోట్లకు పైగా ఖర్చవుతుందని మేధావులు, విద్యావేత్తలు ముఖ్యమంత్రి గారికి సూచించారని కానీ రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీలకు కలిపి వాటి అభివృద్ధి పేరిట కేటాయించిన 500 కోట్లు ఏ మూలకు సరిపోతాయో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం నేటి రాష్ట్ర




బడ్జెట్ సమావేశాల ప్రసంగంలో ఆ ఊసే ఎత్తకపోవడం దుర్మార్గమన్నారు.తక్షణమే రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యకు 30% నిధులు కేటాయించాలని, శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి 200 కోట్ల రూపాయలను కేటాయించాలని,జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో విద్యార్థి,నిరుద్యోగుల ఆందోళనలను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో...పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు కెమ్మసారం రవితేజ..జిల్లా సహాయ కార్యదర్శి కోనేటి అనిల్ జిల్లా నాయకులు కొయ్యడ రాకేష్,యం. డి సోను, మిరుదొడ్డి అజయ్,శ్రీనివాస్, ప్రవీణ్,యం.డి అస్లంతదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలి

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

వెల్దండ,జూలై,26(జనసముద్రం న్యూస్)ఈనెల 28న కల్వకుర్తి పట్టణానికి రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.వెల్దండ మండలం కొట్ర గేటు వద్ద ఏర్పాటు చేసిన కేంద్ర మాజీ మంత్రి, దివంగత సూదిని జైపాల్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను గురువారం నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. వెల్దండ మండలం కొట్ర గేటు వద్ద ఏర్పాటు చేసిన కేంద్ర మాజీ మంత్రి, దివంగత సూదిని జైపాల్ రెడ్డి, విగ్రహ పరిసరాలను పూల మొక్కలతో సుందరంగా తీర్చిదిద్దాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించే బహిరంగ ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. విఐపి గ్యాలరీ, ముఖ్యమంత్రి సభ స్థలం, ప్రజలకు కావలసిన ఏర్పాట్లు తదితర అంశాలను అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి సభ వేదికను రానున్న మూడు రోజులపాటు వాతావరణాన్ని



దృష్టిలో ఉంచుకొని అందుకు అనుకూలమైన సభా స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, వెల్దండ తాహసిల్దార్ రవికుమార్, కల్వకుర్తి తాహసిల్దార్ ఇబ్రహీం తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కామ్రేడ్ దేశెట్టి రామచంద్రయ్య ఆశయ సాధానకై ఉద్యమిద్దాం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 25 సిపిఐ (యం యల్) న్యూడెమోక్రసి భూమి కోసం భూక్తి కోసం ఈ నెల విముక్తి కోసం ఎంతో మంది వీరులు తమ అమూల్యమైన ప్రాణాలర్పించారు వారి ఆశయాసాదనను వమ్ముచేయకుండా వారి బాటలో పయనించిన వ్యక్తి కామ్రేడ్ రామచంద్రయ్య తుది శ్వాస విడిచేవరకు పేద ప్రజలకు గొంతుకైనాడు నిత్యం దళిత, గిరిజన, ఆదివాసి ప్రజలకు అందల్సిన ప్రభుత్వ ఫలాలను అధికార రాబందులు లూటి చేస్తుంటే వారి పరిరక్షణ కోసం ప్రజలను ఏకం చేసి ప్రజాఉద్యామల ద్వారా పరిష్కారించాడు పొడు భూములు కొట్టించి వాటి పట్టకోసం, ఆదివాసీ లపై ఫారెస్టు దాడులను అరికట్టాలను కోరుతూ పలుమార్లు రాజీలేని పోరును జరిపినాడు అలాంటి మహానేతాను అనారోగ్యం తో కానుమూసి నేటి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా సిపిఐ యం యల్ )న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో ప్రధవ వర్ధంతిని మహబూబాబాద్ పట్టణం లో అంబేద్కర్ విగ్రహం ముందు వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి లు అర్పించారు అనంతరం పార్టీ జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్, బట్టు చైతన్య, చారి హరీష్ లు మాట్లాడుతూ పార్టీలో అంచేలాంచెలుగా ఎదుగుతూ పేదల అభివృద్ధి కోసం నిత్యం ప్రజా పోరాటాలు నిర్వహిస్తే ప్రభుత్వం అనేకసార్లు అక్రమ అరెస్టులు చేసిన మొక్కవోగ్గన దైర్యంతో ప్రజాపోరాటలు నిర్వహించడం జరిగింది అవి రైతులకు గిట్టుబాటు ధర కోసం గాని, కూలి



రెట్ల పెంపు కై గాని పల్లెల్లో దొరల దోపిడీ పై అలుపెరుగనిపోరాటం చేసిన వ్యక్తి కామ్రేడ్ రామచంద్రయ్య అలాంటి వ్యక్తి మరణం విప్లవొద్యమానికి తీరని లోటని కామ్రేడ్ రామచంద్రయ్య ఆశయ సాధనకై ఉద్యమిస్తే నె అప్పుడే నిజమైన నివాళిలు అన్నారు ఈ కార్యక్రమం లో మాదారపు నాగరాజు, మామిడాల వెంకన్న,జినక బాబు,మహేష్,విజయ్, రాజ్, రవి తదితరులు పాల్గొన్నారు అభినందనలతో...బట్టు చైతన్య



## ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలి

## సీపీఐ జిల్లా అధ్యక్షులు విజయ సారధి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జులై 25

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీపీఐ ఆఫీసులో గురువారం విజయ సారధి పుట్టిన రోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా హృదయం స్వచ్చంధ సేవా సంస్త ఆధ్వర్యంలో సిపిఐ ఆఫీసు ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వనజీవి దైద వెంకన్న మాట్లాడుతూ.... పుట్టిన రోజు.పెళ్లి రోజు కార్యక్రమాలకు మొక్కలు నాటే కార్యక్రమన్ని ఆనవాయితీగా పెట్టుకొని రాబోయే భావితరాల కోసం బాధ్యతగా పర్యావరణా పరిరక్షణ కోసం మొక్కలు నాటాలన్నారు ఈ సందర్భముగా . మీరు కూడా బాధ్యతతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా హృదయం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దైద వెంకన్న, పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ మాగం లోకేష్ మేక వెంకటేష్ చిలువేరు వికాస్ నునావతు బాలు రమేష్ పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ పట్టణము 7వ వార్డులో రోడ్డు పరిస్థితి..

## హుజురాబాద్ మున్సిపాలిటీ పాలక పక్ష మరియు అధికారుల నిర్వాకం

(జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ జూలై 25:)హుజూరాబాద్ మున్సిపాలిటీ పాలకపక్ష మరియు అధికారుల నిర్వాకం వలనడిపో క్రాస్ రోడ్ మూల మలుపు తిరిగాక బండ అంకుస్ రోడ్డు పక్కన ఉన్న రోడ్డును ఒకసారి పరిశీలిస్తే ఎంత దారుణంగా ఉందో అక్కడ వర్షపు నీరు నిలిచి బురదమై అక్కడి కాలనీ వాసుల రాక పోకలకు ఇబ్బంది కలుగుతుంది.మహిళలు వృద్ధులు పిల్లలు ఎలా నడుస్తారో ఒకసారి ఆలోచన చేయాలని,ఆ దారి వెంట పాదచారులు నడవలేక పోతున్నరు అంటూ కాలని వాసులు వాపోతున్నారు.కేవలం మాటల వరకే పెద్ద పెద్ద మీటింగ్ లు పెట్టి ప్రజల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇక్కడ ఉన్న గుంతల్లో మొరం పోసి ప్రజల సమస్యలను తీర్చాలని అక్కడి కాలనీ వాసులు,పాదచారులు కోరుచున్నారు. .ప్రజలకు ఇబ్బంది లేకుండా దీన్ని వెంటనే మరమత్తు చేపించాలని డిమాండ్ చేస్తున్నారు



## మున్సిపల్ కార్మికుడిని పరామర్శించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్ కొత్తగూడెం మున్సిపాలిటీ 12వ వార్డు ఎస్సిబి నగర్ లో విద్యుత్ ప్రమాదానికి గురై కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుడు దుర్గప్రసాద్ ను టీపీసీసీ నాగా సీతారాములు పరామర్శించారు. దుర్గాప్రసాద్ కుటుంబానికి మున్సిపల్ శాఖ అధికారులు, పాలకమండలి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని, ఖర్చుకు వెనుకాడకుండా మంచి వైద్యం అందించి ఆ కుటుంబానికి అండగా నిలవాలని డిమాండ్ చేశారు. మరోసారి మున్సిపాలిటీలో ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్తగా ఉండి కార్మికులకు అవసరమైన అన్ని రక్షణ పరికరాలను అందిచాలని దుర్గాప్రసాద్ త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట 5 వార్డు కౌన్సిలర్ తలుగు అనీల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు కరీం పాషా, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, బొబ్బల వెంకట్, బొల్లం ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జంగిల్కొండ క్రాస్ రోడ్ లో 50 పడకల ఆస్పత్రి కట్టాలని ప్రార్ధన.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 25 82 సర్వే నెంబర్ జంగిల్కొండలో క్రాస్ వద్ద గవర్నమెంట్ భూమిలో 50 పడకల హాస్పిటల్ కట్టాలని ఎమ్మార్పీఎస్ ఈరోజు గవర్నమెంట్ భూమిని చూడడం జరిగినది. జంగిలికొండ చుట్టుపక్క గ్రామంలోని సుమారు 30 వేల జనాభా గలదు మహబూబాబాద్ కు రావాలంటే 16 కిలోమీటర్ల దూరంలో ఉన్నది హాస్పిటల్ లేక గర్భిణీ స్త్రీలు బాలింతలు. చిన్నపిల్లలు. చాలా ఇబ్బంది పడుతూ మహబూబాబాద్ 16 కిలోమీటర్ వాక్కు ఆటోలలో రావాలంటే ఇబ్బంది పడవలసి వస్తున్నది జంగిలికొండ క్రాస్ రోడ్ కు దగ్గర్లో ఉన్న గ్రామాలు 1.వి ఎస్ లక్ష్మీపురం (కొత్తూరు) 2. హజారి తండా 3. బండి చంద్రు తండా 4. మైత తండా 5. కేశ తండా 6. సింగారం 7. వెంకట్రామ్ తండా 8. ఇస్లావత్ తండా 9. జంగిలికొండ 10. కేవుల తండా 11. దూదే తండా 12. రోడ్డుబండ తండా 13. నేరడ 14. కాకులపాడు తండా 15. బాల్య తండా 16. పర్వతగిరి తండాలు కొన్ని కలుపుకొని క్రాస్ రోడ్ వద్ద నరసింహుల పేట నుండి వచ్చే వెహికల్ చిన్న గూడూరు జయ్యారం మరియు కొన్ని గ్రామాలు కలుపుకొని రోడ్డు సౌకర్యం ఉన్నది కావున జంగిలికొండ క్రాస్ రోడ్ వద్ద 50 పడకల ఆసుపత్రి కట్టాలని ఈరోజు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీత సురుగు ఐలయ్య ఆధ్వర్యంలో ఈరోజు జంగిలిగొండ క్రాస్ రోడ్ వద్ద భూమిని చూడడం జరిగినది. ఈ ఆధ్వర్యంలో పాల్గొన్నవారు. కొమ్ము నారాయణ.జక్క శంతన్.బుడిగె యాకన్న. పుణ్యపుర్తి యాకన్న. బుడిగేహరీష్ .జక్కుల నవీన్. ఉప్పుల అశోక్. ఉప్పుల అనిల్ యాదవ్. బుడిగే యాకమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు



## ఆషాఢమాసం బోనాల ఉత్సవాల సందర్భంగా

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:25) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లోని పలు అమ్మ వారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు



## జగజ్జనని జగన్మాత ఎల్ల లోకాలనేలుతున్న ఆదిపరాశక్తి ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:25) కూకట్ పల్లి లోని గ్రామ దేవత ఏడు గుడిల శ్రీ పోచమ్మ తల్లి ఆలయం నందు నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాల్లో సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యం , బోనం సమర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆలయ అర్చకులు రాజేశ్వరరావు దంపతులను ఆశీర్వదించి, ఆలయ కమిటీ సభ్యులు సన్మానించడం జరిగింది. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీర్వాదంతో ప్రతి ఏటా కుటుంబ సమేతంగా బోనం సమర్పించడం జరుగుతుందని, దేశ ప్రజలందరూ కూడ సుఖ సంతోషాలతో ఆరోగ్యకరంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగింది అని తెలియజేశారు.

# రేవంత్ రైతు ద్రోహి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

జన సముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి ( జూలై 25): శాసనసభ ఎన్నికల సమయంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ ఎటువంటి ఆంక్షలు లేకుండా అమలు చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు నెలల పాటు కాలయాపన చేసి జీవో నెంబర్ 567 పేరుతో ఆంక్షలు ఉరితాడును రైతులకు బిగించిన కాంగ్రెస్ పార్టీని రైతులు క్షమించరని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు . గురువారం రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం తుక్కుగూడలో శ్రీ కళా ఫంక్షన్ హాల్ లో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జక్కా రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని రైతు హామీల నుండి ఈ ప్రభుత్వం పారిపోతున్నదని బిజెపి కిసాన్ మోర్చా రైతులకు అండగా నిలబడి ఈ ప్రభుత్వం మెడలు వంచి రైతులకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేదాకా పోరాడటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రుణమాఫీ విషయంలో మోసపోయిన రైతులకు అండగా నిలబడేందుకు బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా 27 వ తేదీన హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రారంభించనున్నట్లు అదేరోజు రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం ఆరుట్ల గ్రామంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోసపోయిన రైతులతో సమావేశమై సంతకా ల ఉద్యమాన్ని ప్రారంభిస్తారని బిజెపి కిసాన్ మోర్చా నాయకులు కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోసపోయిన రైతుకుబిజెపి కిసాన్ మోర్చా నాయకులు కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోసపోయిన రైతుల సంతక సేకరణ ఉద్యమాన్ని చేపట్టి రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలల గడుస్తున్న రైతు భరోసా నిధులను నేటి వరకు రైతుల ఖాతాలలో జమ చేయని అసమర్ధ ప్రభుత్వం రేవంత్ రెడ్డి దే




నన్నారు . బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపన్న గౌడ్ కిసాన్ మోర్చా క్షేత్రస్థాయిలో మండల కమిటీలను గ్రామ కమిటీలను బలోపేతం చేసి రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ఈ ప్రభుత్వంపై పోరాడటానికి సిద్ధం చేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పడమటి జగన్మోహన్ రెడ్డి మరిపల్లి అంజయ్య యాదవ్ మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు అంజన్న గౌడ్ నరసింహారెడ్డి గుర్రం మల్లారెడ్డి మిద్దె సుదర్శన్ రెడ్డి కొత్త రామ్ రెడ్డి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు మోరా నరసింహారెడ్డి సుదర్శన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

వెల్దండ,జూలై,26(జనసముద్రం న్యూస్)ప్రభుత్వ ఆసుపత్రులకు పలు రకాల రోగాలతో వచ్చే ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్యులను ఆదేశించారు. గురువారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని యాభై (50) పడకల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో మొత్తం ఎంత మంది వైద్యులున్నారు, విధులకు హాజరైన సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎంతమంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శివరాంను వివరాలు అడిగితెలుసు కున్నారు. అనంతరం హాస్పిటల్లోని ఆపరేషన్ థియేటర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ సెంటర్ డయాలసిస్ సెంటర్, ఓపి, అత్యవసర వైద్య విభాగాన్ని,పరిశీలించారు. ఆస్పత్రి లోని బ్లడ్ బ్యాంకు ను సందర్శించి రక్త నిల్వలు గురించి అడిగి తెలుసుకొన్నారు.ఎల్లప్పుడు ఆసుపత్రిలో అన్ని రకాల రక్త నిలువలను ఉంచుకోవాలని ఆదేశించారు.పాముకాటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, వెల్దండ మండలం కోనేటి వారి తండా కు చెందిన లోక్య నాయక్, నుండి జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తిమ్మాయిపల్లి కి చెందిన సాయి లకు, వివిధ రోగాలతో చికిత్స పొందుతున్న పలువురు రోగులను కలెక్టర్ అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు . ఆసుపత్రికి సరఫరా కావలసిన మందులు అందుతున్నాయా లేదా అని పూర్తి సమాచారాన్ని అందజేయాలని ఆదేశించారు. ఎప్పుడు ఎలాంటి సమస్యలతో రోగులు వస్తారో తెలియని పరిస్థితి కాబట్టి వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సీజన్లో డెంగీ, మలేరియా వంటి జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున అంటువ్యాధులు ప్రబలే గ్రామాల్లో అత్యవసర వైద్యసేవలు నిర్వహించి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే విధంగా



వైద్యాధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఇప్పటివరకు ఎంతమందికి వైద్య సహాయం అందించారని కలెక్టర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు నార్మల్ డెలివరీలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆస్పత్రి పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని సూపరింటెండెంట్ ని ఆదేశించారు.హాస్పిటల్ లో ఏమైనా సమస్యలు ఉంటే తమకి తెలియజేయాలని ఈ సందర్బంగా కలెక్టర్ సిబ్బంది కి సూచించారు.కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరిండెంట్ శివరాం, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ రోహిత్ తదితరులు ఉన్నారు.




## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.

దామరచర్ల మండలం.జులై 25.(జనసముద్రం న్యూస్):

నిరుద్యోగ సమస్యలపై అసెంబ్లీ ముట్టడి కి బీజేవైఎం నాయకులు సన్నిద్ధం కావడంతో ముందస్తుగా వారిని అరెస్టు చేయడం జరిగినది,బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోదాల కృష్ణంరాజు మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగ భృతి చెల్లించాలని గ్రూప్-2 పోస్టులను పెంచి గ్రూప్-1,1100 క్వాలిఫై చేయాలని అన్నారు,అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు.వారి వెంట నాయకులు అనిపిరెడ్డి నాగిరెడ్డి,చెవుల అజయ్ తదితరులు ఉన్నారు.





## బడ్జెట్ పత్రాలను దగ్ధం చేసి నిరసన తెలిపిన సిపిఐ నాయకులు

ఎల్కతుర్తి జులై 25 జన సముద్రం న్యూస్

ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణకు బడ్జెట్లో గుండుచున్న చూపించిన కేంద్ర ప్రభుత్వంపై సిపిఐ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దగ్నం చేయడం జరిగింది సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి ఊట్కూర్ రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు సవతి తల్లి ప్రేమ చూపించారు అదేవిధంగా సాధారణ బడ్జెట్లో తెలంగాణ పేరు పెట్టకపోవడం చాలా అన్యాయం అదేవిధంగా దీనికి కేంద్ర మంత్రులు తెలంగాణ రాష్ట్రంలో గెలిసి ఈ బడ్జెట్ పెట్టకపోవడం దీనికి నైతిక బాధ్యత వారు భరించవలసింది అని కోరారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం ప్రజలు చెప్తారు బిజెపికి వత్తాసు పలికిన ఆంధ్రప్రదేశ్ బీహార్ కు బిజెపి అమ్ముడు పోయిందని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్ జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాసు సిపిఐ మండల సహాయ కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తండా మొండయ్య నిర్మల మనోహర్ మర్రి విజయ్ సుర మొగిలి పిన్ రెడ్డి మోహన్ రెడ్డి గుంత మల్లయ్య భాస్కర్ రెడ్డి ఇంజాల పోచయ్య జూపాక రవీందర్ పెండ్యాల ఐలయ్య పి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ చక్రాల క్రింద పడి యువరైతు మృతి

జనసముద్ర%శీ% న్యూస్ ఎర్రోళ్ల బాబు సిద్ధిపేట:సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలో లింగారెడ్డి పల్లి గ్రామం లో కొమురవెల్లి సత్యం ( 34) అనబడే యువరైతు తన సొంత పొలంలో ట్రాక్టర్ తో బురద పొలం దున్నుతుండగా, ఒక్క సారిగా జారి ఐరన్ చక్రాల క్రింద పడగానే చక్రాలు అతని పై నుండివెళ్లగా,చాలా తీవ్రమైన గాయాల పాలయ్యాడు.దీంతో చుట్టు ప్రక్కల రైతులు వచ్చి అతనిని హాస్పిటల్ తీసుకువెళ్తుండగా మార్గ మధ్యంలో చనిపోయాడు. సత్యం కు వివాహం అయింది, ఒక కూతురు, కుమారుడు ఉన్నారు.ఈ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరడం జరిగింది..





## బోనాల పండుగ సందర్భంగా మాజీ కార్పోరేటర్లతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:25)

బోనాల పండుగ సందర్భంగా మూసాపేట్ లోని భవానీ నగర్,లచ్చయ్య నగర్, అంబేద్కర్ నగర్, బాబు జగ్జీవన్ రామ్ నగర్, మారుతి నగర్,మూసాపేట్ విలేజ్, జనతా నగర్ ప్రాంతాల్లో వెలిసిన అమ్మవార్లను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,మూసాపేట్ మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్ ,పగుడాల బాబు రావు గార్లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సాంప్రదాయ బద్దంగా ప్రతి ఏటా ఆషాఢ మాసంలో బోనాల పండుగ అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, అమ్మవార్ల కృపా కటాక్షంతో ప్రజలంతా సంతోషముతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్,సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్, తుకారాం, విష్ణు,రాజు, మల్లేష్, మనోజ్,అడివయ్య, కృష్ణ, జైరాజ్, అర్జున్, నరేష్ ,రవి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడెడ్ బడుల్లో విద్యార్థుల తనిఖీలకు ఆదేశాలు

## పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు త్వరలో తనిఖీలు జరిపించడం.







అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 25 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లాలోఉపాధ్యాయ పోస్టులకోసం ఎయిడెడ్ పాఠశాలలు విద్యార్థుల సంఖ్యను ఎక్కువగా చూపుతున్నాయని, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని ఎయిడెడ్ పాఠశాలలను తనిఖీ చేయాలని, యూడైస్లో తప్పుగా నమోదు చేసిన విద్యార్థుల వివరాలను సరి చేయాలని సూచించారు. అక్రమాలకు పాల్పడిన ఎయిడెడ్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొన్ని ఎయిడెడ్ పాఠశాలలు ఉపాధ్యాయ పోస్టుల కోసం విద్యార్థులు లేకపోయినా ఉన్నట్లు చూపుతున్నాయి. విద్యార్థుల సంఖ్య అనుగుణంగా ఉపాధ్యాయుల నియమించాలని కొంతమంది న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నారు . కోర్టు ఆదేశాలతో అనుమతులు తెచ్చుకొని, ఒక్కో ఉపాధ్యాయ పోస్టును రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షలకు అమ్ముకోవడం.. ఆంధ్ర రాష్ట్రంలో రైల్వే కోడూర్ ముందంజలో ఉందని కొంతమంది చెప్పుకొస్తున్నారుప్రభుత్వ టీచర్ ఉద్యోగం రావాలంటే డీఎస్సీ మరియు టెట్ రాసి, లక్షల మంది అభ్యర్థులతో పోటీ పడాల్సి ఉంటుంది. ఎయిడెడ్ కు వచ్చేసరికి జిల్లా స్థాయిలోనే ప్రశ్నపత్రం సిద్ధం చేయడం, ఒక్క జిల్లాలోనే ఒక్క మండలంలోని టీచర్లు మాత్రమే వారిని ఎగ్జామ్ పేపర్ లు తయారు చేయించుకోవడం డబ్బులు ఇచ్చిన వారికి వాటిని ముందుగానే లీక్ చేయడం పరిపాటిగా మారింది. ఇటువంటి దిగజారు పనులకు పాల్పడినటువంటి ఎయిడెడ్ స్కూల్లో వదలకుండా ఎంక్వయిరీ వేసి త్వరలోనే పరిష్కారం చూపుతామని నిరుద్యోగులకి మాట ఇవ్వడం జరుగుతున్నది అంటూ చెప్పుకొచ్చారు రైల్వే కోడూరు లోని.. "హెచ్ ఎం ఎం హై స్కూల్"... జరిగిన అవకతోకలు కూడా త్వరలోనే బయటపడునుంది.... వేచి చూద్దాం.

# ఉత్తరాంధ్రకు ద్రోహం చేసిన కేంద్రబడ్జెట్ నిరసన వ్యక్తం చేసిన సిపియం




జనసముద్రం న్యూస్, మద్దిలపాలెం,విశాఖపట్నం,జూలై25,కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024%-%25బడ్జెట్‌లో ఆంధ్రరాష్ట్రానికే కాకుండా ఉత్తరాంధ్రకు తీవ్ర ద్రోహం చేసిందని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా సిపిఎం మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో మద్దిలపాలెం మార్కెట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి గంగారావు పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రానికి గత 11ఏళ్ళ నుండి ద్రోహం చేస్తున్నా రాష్ట్రంలో ప్రధాన రాజకీయపార్టీలు నోరుమెదపకపోవడాన్ని తప్పుపట్టారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో కలుపుతామని ప్రకటన చేయకపోగా స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన వర్కింగ్ క్యాపిటల్‌కు 5000 కోట్లు నిధులు కేటాయించలేదన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుకబడిన 7 జిల్లాలకు ప్రత్యేకప్యాకేజీ క్రింద నిధులు కేటాయింపులు లేవన్నారు. రాష్ట్ర రాజధాని నిర్మాణానికి 15వేల కోట్లు రుణం క్రింద ఇప్పిస్తామని చెప్పడటమంటే రాష్ట్ర విభజన హామీలను తుంగలోతొక్కడమేనన్నారు. విశాఖ రైల్వేజోన్, విశాఖ, విజయవాడ మెట్రోరైలు, కడప ఉక్కుఫ్యాక్టరీ, దుగ్గురాజుపట్టణం పోర్టు వంటి వాటికి గుండుసున్నా చుట్టారని ఎద్దేవాచేశారు. తక్షణమే ఈ బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి నిధులు కేటాయించే విధంగా తగిన సరవణలు చేయాలని, అందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వంపై రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి, ఎంపిలు ఒత్తిడి తేవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.మణి, జోన్ కమిటీ సభ్యులు పి.వెంకటరావు, కె.కుమారి, నాయకులు కె.ఎం.కుమార్‌మంగళం, అనపర్తి అప్పారావు, జె.ఆర్.నాయుడు, వెంకటరావు, వైకుంఠరావు, తులసీరాం, విజయ, నాగేశ్వరరావు, త్రినాధం పాల్గొన్నారు.

# షరతులు లేని వేతన ఒప్పందాన్ని కోరుతూ,పోర్ట్ ఫూల్,క్యాజువల్, క్యాంటీన్,కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు




జనసముద్రం న్యూస్,టౌన్ కొత్త రోడ్డు,విశాఖపట్నం,జూలై25,విశాఖపట్నం పోర్టు కార్మికులు తమ యొక్క డిమాండ్ల సాధన కోసం,విశాఖ పట్నం పోర్ట్ అథారిటీ యాజమాన్యం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు నిరసనగా 2రోజుల రిలే నిరాహార దీక్ష ధర్నా కార్యక్రమాన్ని వాటర్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు,,ఈ కార్యక్రమంలో పోర్టులో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోర్ట్ పర్మినెంట్ కార్మికులు, పూల్ కార్మికులు,క్యాజువల్ కార్మికులు,సర్వే కార్మికులు,కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,,విశాఖ పోర్టు సరకు రవాణాలో తిరుగులేని ప్రగతి సాధిస్తుందని కానీ అందుకు తగ్గట్లుగా సౌకర్యాలను పోర్ట్ యాజమాన్యం మెరుగు పరచడంలేదని పలువురు యూనియన్ నాయకులు చెప్పారు,, ఏమ్ఎఫ్ సిబ్బంది వేస్సల్ ఫార్వార్డింగ్ మొత్తం చేసేవారని కానీ ఇప్పుడు ప్రైవేట్ టగ్ లు సిబ్బంది వెస్సల్ ఫార్వార్డింగ్ నిర్వహిస్తున్నారని చెప్పారు,, ఏంఎఫ్ కీ వున్న 2 టాగ్లు కూడా నిత్యం ఏదో ఒక రిపేర్ లో వుంటాయి అని చెప్పారు,,పోర్ట్ లో ప్రతి ఒక్క కార్మికుడు మీద పని ఒత్తిడి పడుతుంది అని కారణం పోర్టులో గత కొంత కాలంగా ఉద్యోగ నియామకాలు జరగడం లేదు అని చాల మంది కార్మికులు చెప్పారు,,, పోర్టు లో జెట్టి లను ప్రైవేట్ సంస్థలకు అమ్మేస్తున్నారని చెప్పారు,,దీని ఫలితంగా ఉపాధి తగ్గిపోతుందని చెప్పారు,,పోర్టులో 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని 12 గంటలు పనివిధనాన్ని తొలగించాలని పలువురు కార్మికులు డిమాండ్ చేశారు,,,పోర్టులో చాల ట్రాన్స్పోర్ట్ కంపినీలు, షిపింగ్ కంపినీలు 12 గంటల పనివిధనాని అవలంబిస్తూనాయి అని కొందరు కార్మికులు చెప్పారు,,పోర్టులో వివిధ విభాగాల్లో పూల్ కార్మికులు,క్యాజువల్ కార్మికులు,కాంట్రాక్ట్ కార్మికులు,సర్వే కార్మికులు,విధులు నిర్వహిస్తున్నారు అని వీళ్ళందరికీ కనీస వేతన చట్టం అమలు చేయాలని,సమాన పనికి సమాన వెతనన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు, మేజర్ పోర్టుల అమ్మకాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు,,తమ యొక్క డిమాండ్లను పరిష్కరించకుంటే తమ యొక్క పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పోర్ట్ యాజమాన్యాన్ని హెచ్చరించారు,,ఈ కార్యక్రమంలో జాతీయ పోర్ట్ ఫెడరేషన్ నాయకులు వి యస్ పద్మనాభ రాజు,పోర్ట్ మాజీ సీనియర్ యూనియన్ నాయకులు లక్ష్మణ్ రావు,ఓ అర్ యస్ సత్యనారయణ,యం ఎఫ్ చట్టి త్రినాధ్, పూరుకుటి రామలింగేశ్వరరావు, ఓ హెచ్ సి యూనియన్ నాయకులు నమ్మి సోమేశ్వరరావు,,రాష్ట్ర సి ఐ టి యు నాయకులు కామ్రేడ్ జగ్గునాయుడు,కామ్రేడ్ ఆర్కేయస్వీ కుమార్,గంగవరం పోర్టు,వైజాగ్ పోర్ట్ యూనియన్ కార్యదర్శి కామ్రేడ్ బి జగన్,వైజాగ్ పోర్ట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు,,

## గుడివాడ పట్టణ సుందరీకరణపై.....డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నిపుణులు పట్టణంలో పర్యటన

### -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆహ్వానం మేరకు.... పట్టణంలోని వివిధ ప్రాంతాలను పరిశీలించిన నిపుణుల బృందం

### -పట్టణ సుందరీకరణ మరియు గ్రీనరీపై పలు ప్రతిపాదనలు రూపొందించిన.... నిపుణుల బృందం





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.25. విజయవాడకు చెందిన డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నిపుణుల బృందం.... ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆహ్వానం మేరకు గుడివాడ పట్టణంలో పర్యటించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్....రామబ్రహ్మం పార్క్.... గుడివాడ పురపాలక సంఘ కార్యాలయ సెంటర్ ఏరియా తదితర ప్రాంతాల్లో, మున్సిపల్ అధికారులతో నిపుణుల బృందం పర్యటించారు.... అనంతరం పురపాలక సంఘ భవనాలు మరియు నాగవరప్పాడు నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఉన్న సెంట్రల్ డివైడర్ పై నిపుణుల బృంద సభ్యులు సర్వే నిర్వహించారు.అనంతరం పట్టణ సుందరీకరణకు తీసుకోవలసిన చర్యలపై బృంద సభ్యులు... మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బాలసుబ్రమణ్యంకు టౌన్ మ్యాప్ ద్వారా వివరించారు.ఆర్కిటెక్చర్ నిపుణుల బృందం పర్యటన వివరాలను మున్సిపల్ ఇంజనిర్ బి.విజయదుర్గ మీడియాకు తెలియజేశారు. గుడివాడ అభివృద్ధికి శాసనసభ్యులు వెనిగండ్ల రాము తీసుకుంటున్న చర్యలలో భాగంగా.... నిపుణుల బృందం గుడివాడలో పర్యటించిందన్నారు. పట్టణ సుందరీకరణ మరియు గ్రీనరీపై బృంద సభ్యులు పలు ప్రతిపాదనలు రూపొందించినట్లు ఇంజనీర్ విజయదుర్గ తెలియచేశారు. ప్రధానంగా మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న చింతల కాలువ డ్రెన్ పై కవర్స్ స్లాబ్ లను ఏర్పాటు చేసి..... అక్కడ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు...మరియు స్వతంత్ర సమరయోధుల విగ్రహాల ఏర్పాటుకు బృంద సభ్యులు పూర్తిస్థాయిలో పరిశీలించినట్లు ఇంజనీర్ చెప్పారు. నిపుణుల బృంద సభ్యులు అందించిన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని....నిధుల విడుదలను బట్టి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో పట్టణ అభివృద్ధి పనులు జరుగుతాయని మున్సిపల్ డి ఈ ప్రవీణ్ మీడియాకు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత పెద్ది శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం మరియు ఆర్కిటెక్చర్ నిపుణుల బృందం, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# కేంద్ర బడ్జెట్ లో రాష్టానికి అన్యాయం జరిగింది

జనసముద్రం న్యూస్, కంచరపాలెం,విశాఖపట్నం,జూలై25,

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మన రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో BNR భవన్ నుండి దేవేంద్ర నగర్,రెడ్డి కంచరపాలెం, రైతు బజారు వరకు ప్రదర్శన, అనంతరం మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జోన్ కార్యదర్శి బొట్టా. ఈశ్వరమ్మ మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో కూడా కార్పొరేట్ సంస్థలకు వరాలు, సామాన్య మధ్యతరగతి ప్రజానీకానికి భారాలు మోపే విధంగానే వున్నాయి.విశాఖ ఉక్కు కు ఆర్థిక సహకారం చేస్తారని కార్మికులు వేయి కాళ్లతో ఎదురు చూసారని అయితే ఈ బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అమరావతి కి 15000 కోట్లు కేటాయించడం అబద్దమని, అప్పు తెచ్చు కోవటానికి హామీగా ఉంటామని మాత్రమే చెప్పారని అన్నారు. అయితే మీడియా వాస్తవాలు చెప్పకుండా ప్రజలను ప్రక్కదారి పట్టిస్తున్నాయన్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా గాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావడానికి కావలసిన నిధులు గురించి గాని, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, ఉత్తరాంధ్రకి ప్రత్యేక నిధులు గాని కేటాయించలేదు.ఈబడ్జెట్ ను సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీజోన్ నాయకులు అప్పా రావు, ఈశ్వరరావు,బి. సింహాచలం,బమ్మిడి. అప్పారావు, శంకరావు, కె. కుమారి తదితరులు పాల్గొన్నారు



## మహిళాసాధికారత100 డేస్

## స్పెషల్ క్యాంపియన్ బేటి బచావో భేటీ పడావో కార్యక్రమం

(జనసముద్రం న్యూస్ గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) గుండుగోలను కుంట, జులై 25:ద్వారకాతిరుమల.మండలంలోని గుండు గొలను కుంట గ్రామంలో అంగన్వాడి సెంటర్లో గురువారం ఉదయం 100 .డేస్ స్పెషల్ క్యాంపెయిన్ .మహిళా సాధికారికత. బేటి బచావో బేటి పడావో పథకం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐ సి డి యస్ సూపర్వైజర్ మేరీ మాట్లాడుతూ గృహహింస చట్టం గురించి మరియు వాళ్లకు చట్టపరంగా కల్పించే రక్షణ గురించి న్యాయస్థానం విచారణ విధానం గురించి అప్పీల్ గురించి అవ గాహన కల్పించారు. జి ఎం ఎస్ కే సుజనా మాట్లాడుతూ మహిళా సాధికారకత గురించి.ఏ దేశంలోనైనా స్త్రీ ఆర్థిక రాజకీయ సామాజిక స్వావలంబన కలిగి ఉంటుందో ఆ దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కనుక ప్రతి మహిళ మరియు స్త్రీ తనకి ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యం సాధించాలి అని తెలియజేశారు. మరియు బేటి బచావో బేటి పడావో పథకం గురించి వివరించారు.2015 లో ప్రారంభించబడిన ఈ పథకం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతో వారి పూర్తి పర్యవేక్షణ లో నిర్వహించడం జరుగుతున్నది.దీని ఉద్దేశాలు లింగ పక్షపాతం తగ్గించడం,ఆడపిల్లలకు మనుగడ మరియు రక్షణ కల్పించడం, బాలికలకు చదువు అందేటట్లు చూడడం అని వివరించారు.ఇది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకునేలా బాలిక శిశు జనాలను పెంచుటకు ఈ పథకం నిర్దేశించబడినది అని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గుండుగొలనుకుంట సచివాలయ పరిధిలోని,అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు,సూపర్వైజర్ మేరీ, జిఎం ఎస్.కె లక్ష్మి సుజన,మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బీ రోడ్లకు నిధులివ్వండి

## ఆర్ అండ్ బి మంత్రిని కోరిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, జులై 25, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి, మాచర్ల.

నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్ధనరెడ్డి ని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కోరడం జరిగింది. ఈమేరకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అందజేసిన వినతి పత్రంలో ప్రధానంగా పాలువాయి జంక్షన్ నుంచి సత్రశాల పుణ్యక్షేత్రం వరకు 11.294 కి.మీకు రూ.21 కోట్ల 60 లక్షలు, దుర్గి నుంచి వెల్దుర్తి వరకు 17.600 కి.మీకు రూ.31 కోట్ల 60 లక్షలు, మాచర్ల నుంచి విజయపురిసౌత్ వరకు 22 కి.మీ వరకు రూ.31 కోట్లు, లోయపల్లి నుంచి లచ్చమ్మబావి తండా వరకు 25.500 కి.మీకు గాను రూ.33.50 కోట్లతో ఆర్ అండ్ బీ ఏఈఈ తయారు చేసిన ప్రతిపాదనలు మంత్రికి అందజేయడం జరిగింది. దానికి గౌరవ మంత్రివర్యులు కూడా సానుకూలంగా స్పందించి ఇంజనీర్ ఇన్ చీఫ్ వేణుగోపాలరెడ్డికి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా క్లియర్ చేయిస్తానని హామీనిచ్చారు.

## చిన్న వెంకన్న కు హుండీల లెక్కింపు



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి టిరమేష్ జులై 25

ద్వారకా తిరుమల ఏలూరు జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీలు గురువారం ఉదయం ప్రమోద మండపంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ దేవస్థాన కార్యనిర్వాహణాదికారి పర్యవేక్షణలో లెక్కింపు జరిపారు. ఈ హుండీల లెక్కింపు ద్వారా స్వామి వారికి గడచిన 28 రోజులకు గాను రూ.2,41,72,018,/- రూపాయల ఆదాయం వచ్చింది. అలానే భక్తుల కానుకల రూపేణ 401 గ్రాముల బంగారం , 6కేజీల 222 గ్రాముల వెండి మరియు పాత రూ 500 (12నోట్లు), రూ 1000 ( 1 నోట్లు ), 2000 (82నోట్లు ) పలు దేశాల విదేశీ కరెన్సీ సైతం లభించినట్లు, ఈ హుండీల లెక్కింపులో ఆలయ సిబ్బంది అధికారులు, అర్చకులు పాల్గొన్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ వేంద్ర త్రినాథరావు తెలిపారు,

# తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల స్పాట్ కౌన్సిలింగ్



జనసముద్రం : జూలై 25 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) 2024– 2025 విద్యా సంవత్సరమునకు గాను, తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయం పెద్దపల్లి, సుల్తానాబాద్ శాస్త్రినగర్ (బాలురు) నందు ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 27వ, తేదీన స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. దేవేందర్ రెడ్డి తెలిపారు. 27న ఉదయం 9గంటల నుండి అడ్మిషన్లు ప్రారంభమవు తాయన్నారు. స్పాట్ కౌన్సెలింగ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజియన్ల పరిధిలోని బాలురకు పెద్దపల్లి కళాశాల యందు నిర్వహించబడును. అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు మార్చి 2024 హాజరై ఉత్తీర్ణులై ఉండవలెను. మరియు తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ :2,00,000 (అర్బన్ ప్రాంతం),రూ:1,50,000 (రూరల్ ప్రాంతం) కలిగి ఉండవలెను. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని నిర్దేశించబడిన తేదీన ఉదయం 9:00 గం.లకు నిర్ణయింపబడిన స్పాట్ నందు అన్ని ధృవపత్రాలతో హాజరుకాగలరు.

**జత పర్చాల్సిన ధృవీకరణ పత్రాలు**

1. SSC మెమో, TC మరియు స్టడీ సర్టిఫికేట్స్ 2. కులము,ఆదాయం 3. పాస్ ఫొటోస్ (5) అడ్మిషన్ పొందగోరు కళాశాలలు పెద్దపల్లి,మంథని, గొల్లపల్లి,మేడిపల్లి,కోరుట్ల, ముస్తాబాద్,బోయిన్ పల్లి,జమ్మికుంట.

నోట్: కేవలం బాలురకు మాత్రమే 27వ,తేదీ శనివారము రోజున సుల్తానాబాద్ లోని బాలుర గురుకుల కళాశాల యందు కౌన్సెలింగ్ సమయం: ఉ: 9:00 గం.నుండి మ. 1:00 గం.వరకు నిర్వహించబడునని ప్రిన్సిపాల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల/కళాశాల బాలురు పెద్దపల్లి సుల్తానాబాద్ వారు తెలిపారు.

# రోడ్డు మైసమ్మకు ప్రత్యేక పూజలు చేసిన ట్రక్కు డ్రైవర్లు





జన్నారం మండలం విలేకరి

జనసముద్రం న్యూస్ జులై25

జన్నారం మండలంలో పనిచేస్తున్న ట్రక్కు డ్రైవర్లు రోడ్డు మైసమ్మకు పూజలు నిర్వహించారు. ఆషాడమాసం గురువారం సందర్భంగా వారు జన్నారం మండలంలోని పైడిపల్లి గుండు వద్ద రోడ్డు మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు .వర్షాలు బాగా పడాలని పంటలు బాగా పండి ప్రజల సుఖశాంతులతో జీవించాలని వారు పూజలు నిర్వహించారు. అలాగే తమకు నిరంతర ఉపాధి ఉండే విధంగా చూడాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో ట్రక్కు డ్రైవర్లు పాల్గొన్నారు.

# భోజనం,చదువు పై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్



జనసముద్రం న్యూస్, జులై 25 పుల్లలచెరువు. మండలంలోని ముటుకు ల గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీ యా గురువారం తనిఖీ చేశారు. మెనూ బోర్డ్ ఎక్కడని ఆమె హెచ్.ఎం ను ప్రశ్నించారు. మెనూ బోర్డ్ లేకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్షం చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనాNఈఆమెరుచి చూసి పులిహోర చప్పగా ఉందని,పులుపు లేదని ,ఇలాంటి భోజనాన్ని పిల్లలకు పెట్టడమెంటని ఆయన ప్రశ్నించారు.

పైగా పులుపు తో పాటు పప్పు కూడా లేదని హెచ్.ఎం ,వంట మనుషులపై ఆమె ఆగ్రగమ్ వ్యక్షం చేశారు. విద్యార్థులు యూనిఫారం వేసుకోకపోవడంపై ఆమె ఆరాతీశారు. నిన్ననే విద్యార్థులకు యూనిఫారం ఇచ్చామని హెచ్.ఎం తెలిపారు. గుడ్లు ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగారు. ప్రతి రోజు షూస్ వేసుకొని పాఠశాలకు రావాలని విద్యార్థులకు తెలిపారు. కలెక్టర్ 3,4,తరగతుల విద్యార్థులచే ఇంగ్లీష్,తెలుగు పాఠాలను చదివించగావారు చడవకపోవటంపై ఉపాధ్యాయులను. నిలదీశారు. భోజనం బాగా లేకపోవటం,పిల్లల పాఠాలు చడవకపోవటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ పూర్ణ చంద్రరావు, ఆర్డబ్ల్యూ ఎస్ ఈఈ మురలీధర రావు,డీఈకిషోర్,జేయి రామకృష్ణ,సీడీపీవో పద్మావతి,తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడివో విలియమ్స్ తదితరులు పాల్గో న్నారు.

# ఆశ్రమ పాఠశాల, ఆధార్ క్యాంపు, గ్రామ పారిశుద్ధ్య పనులు పరిశీలన చేసిన ఎంపీడీఓ , గ్రామ సర్పంచ్



జనసముద్రంన్యూస్, జులై 25,

పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మండలం. మండలంలోని తాళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఏడో మైలు ఆశ్రమ పాఠశాలను గ్రామ సర్పంచ్ పసుపులేటి బ్రహ్మానాయుడు, ఎంపీడీఓ తనిఖీ చేయడం జరిగింది. అలాగే ఆధార్ క్యాంప్ ని పరిశీలించి గ్రామంలోని పారిశుధ్యం పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో జరుగుతున్న పారిశు ద్ధ్య పనులను పరిశీలించడం జరిగింది.

ఈకార్యక్రమంలోఎంపీడీవో, గ్రామ సర్పంచ్ పసుపులేటి బ్రహ్మానాయుడు సెక్రెటరీ వెంకటరామయ్య, గ్రామ నాయకులుచింతకాయలఆంజనేయులు, నాగేశ్వరరావు, కురబోయిన రామారావు, పగడాల కోటేశ్వరరావు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులను కలిసిన ద్వారకాతిరుమలం మండలం టిడిపి నాయకులు



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జూలై 25

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ( సచివాలయం – అమరావతి ) లో రాష్ట్ర హెూం శాఖ మంత్రి ని, రాష్ట్ర బీసి సంక్షేమ శాఖ మంత్రిని కలసిన టీడీపీ నాయకులు కొత్తపల్లి సుబ్బారావు

ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శా ఖ మంత్రి వర్యులు వంగళపూడి అనిత ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు యస్. సవితని మర్యాద పూర్వకంగ కలసి ద్వారకాతిరుమల ( చిన్న తిరుపతి ) శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దుస్సాలు అలంకరించి శ్రీ స్వామి వారి చిత్రపటం, మరియు తీర్థ ప్రసాదాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి సుబ్బారావు మరియు ఈ కార్యక్రమంలో తధితర టీడీపి నాయకులు పాల్గొన్నారు

# కొయ్యూరు-వాల్మీకి వీధి గతి ఇంతేనా? ఈ పరిస్థితి మార్పు ఎప్పుడూ!!



జన సముద్రం న్యూస్ తేదీ 25:

అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంఛార్జి: కొయ్యూరుపంచాయితీలోకొయ్యూరుగ్రామములోగల వాల్మీకి వీధి డ్రైన్ సమస్య కొన్ని సంవత్సరాల నుండికొన సాగున్నది ఎండకాలం, శీతాకాలం,, పర్వాలేదు,,వర్షా కాలంలో భురుద నీరు రహదారిలో మధ్యలో నిల్వ ఉండి,,నడావ టానికి ఇబ్బందీ పడుతున్నప్రజలు, ఎన్నో మార్లు పంచాయితీఅదికారు లు,,మండల అభివృద్ధి అధికారులు,,రాజకీయపార్టీ ప్రజాపతినిధులు నడి యాడి చూసి బాగు చేద్దాము అని మాట చెప్పి వెళ్లిన వాళ్ళే తప్ప సమస్యా పరిష్కారదిశగా అలోచన చేసి న్యాయం చేయాలని ఎవరూ లేరని ప్రజలుపత్రికా ద్వారా ఆవేదన వ్యక్తంచేశారు. మమ్ములను జిల్లా కలెక్టర్,, పివో,, జిల్లా ఉన్నత అదికారులు ఆదుకోవాలని డిమాండ్. లేకపోతే ఈ మురికి కాలువలో కూర్చొని ధర్నా నిర్వహిస్తాము అనీ ప్రజలు తెలియ జేస్తున్నారు. ఈ విషయ ములో మాకు న్యాయంచేయాలనీ సీజనల్ వ్యాధుల నివారణకు,, మా ఆరోగ్య విషయ ము లో భద్రత కల్పించాలని కోరుతున్నా ప్రజలు. ఎందరో ప్రాణాలు కోల్పోయిన పరిస్థితిలో తాము ఉన్నాము దోమ కాటు ,,బాక్టీరియా వైరస్ రహదారిమధ్యలో ఉన్నా భురుద వలన,, మా ఆరోగ్యాలను హాని కలిగిస్తుంది ప్రజలు ఆవేదన వెల్ల బుచ్చారు. త్వరగాఈ సమస్యా పరిస్కారా దిశవ ప్పుదూజరుగుతోంది. ప్రభుత్వఅధికారులు అయిన పట్టించుకోని,,పంచాయితీశాఖ,రహారదారులశాఖద్వా రా అయిన న్యాయము చెయ్యాలనీ, ముఖ్య మంత్రి, నారా చంద్రబాబు నాయుడు నికోరుతున్నారువాల్మీకి విధి ప్రజలు. సర్వేజనా సుఖినోభవంతు!!

# ముటుకు ల ప్రాజెక్ట్ ను పరిశీలిస్తున్న కలెక్టర్

**- సాగర్ నీటిని,ప్రాజెక్ట్ ను పరిశీలించిన కలెక్టర్.**



జన సముద్రం న్యూస్,జులై 25 పుల్లల చెరువు. మండలం లోని ఐ.టి.వరం సమీపంలోని 85/3 మైలు రాయి సాగర్ కెనాల్ వద్ద నీటిని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీ యా గురువారం పరిశీలించారు. సాగర్ నీటి వివరాలు ఆర్డబ్ల్యుఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కెనాల్ లో నీటిని ఆమె పరిశీలించారు. నీటిని తాగడానికి మాత్రమే ఉపయోగించే లాచూడాలని ఆమె అధికారుల ను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ముటుకు ల గ్రామంలోని తాగునీటి ప్రాజెక్ట్ ను కలెక్టర్ తమీమ్ అన్సారీయాపరిశీలించారు. ట్యాంక్లోకివిడుదలవుతు న్న నీటిని,పంప్ హౌస్ లను పరిశీలించారు. ట్యాంక్ వివరాల ను ఆర్డబ్ల్యూ ఎస్ అధికారులు వివరించారు. ఈట్యాంక్ద్వారామొత్తం 44 గ్రామాలకు నీరండాలని, పుల్లలచెరువుమండలంలో 36,వైపాలెం మండలంలో 5,త్రిపురాంతకం మండలంలో 3 గ్రామాలకు నీరండాల్సి ఉందని,కానీ 10 గ్రామాలకు నీరు అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రాజెక్ట్ లోని నీటిని పరిశీలించారు. మండలం వెనుకబడిన ప్రాంతమని,తాగు నీటి సమస్య ఉందని,ఇళ్లలో,వ్యవసాయ యంకోసం 1000 అడుగుల వరకు బోరువేసినా నీరు రాని పరిస్థితి ఉందని ఆమెకు వివరించారు.

బోర్లకునీరుఎక్కువకాలంరావని,సంవత్సరంలో 9 నెలలు తాగునీటి ట్యాంకర్ల పైనే ఆధారపడవలసి వస్తుందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఎక్కువగ్రామాలకుతాగునీటినిఅందించేందుకుచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పుల్లల చెరువు సమీపంలోని చిన్న కండ్లేరు రిజర్వాయర్ ను ఆమె పరిశీలించారు. ఈ రిజర్వాయర్ ద్వారా 2 వేల ఎకరాలకు పైగా సాగవుతుందనిగేట్లు మూసుకొని పోయాయని,చెరువుకట్టపైనకిందచెట్లుమొలిచాయని. రిజర్వాయర్ మరమ్మతులకు నోచుకోకపోవడంతో పొలాలకు నీటి విషయం లో ఇబ్బంది గా ఉందన్నారు. చెరువు మరమ్మతులు చేయించి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని ఆమె రైతులకు హామీ ఇచ్చారు. పుల్లల చెరువు లోని కాటివీరన్న చెరువు కట్ట ను ఆమె పరిశీలించారు.

చెరువు కట్ట ఆక్రమణలకు గురైందని,చెరువు కట్ట మీద వాహనాలు వెళ్లాలంటే ఇబ్బందిగావుందని చేరుకట్టపైన ఉన్న ఆక్రమణలను తొలగించాలని గ్రామస్థులుకలెక్టరుకు వినతిపత్రం ను అందజేశారు. దీంతో ఆమె చెరువు కట్టను పరిశీలించిఆక్రమణలను తొలగించాలనిఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్,రెవిన్యూమండలపరిషత్ అధికారులు పాల్గొన్నారు.

# డగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకుందాం.GRSYFయువత




అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 26 జనసముద్రం న్యూస్

కడపజిల్లా కలెక్టర్ కార్యాలయం లో నేడు గురువారం గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య ముద్రించిన ఓ యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడదాం అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ తోలేటి శివ శంకర్ ఆవిష్కరణ చేశారు. డగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడం లో యువత భాగస్వామ్యం కావాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య(GRSYF)యువతను చైతన్యం చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ అన్నారు .

ఈ కార్యక్రమం లో గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య డి. ఎం. ఓబులేసు యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధిక్, నాయకులు సాయి,నవీన్, నాగమల్లయ్య , హరి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో అభివృద్ధిలో భాగస్వాములు కావలసిన యువతనేడుమాదకద్రవ్యాలకుబానిసలుఅవుతున్నారు .చాపకింద నీరులా వ్యాపిస్తున్న డ్రగ్స్ ను ఇప్పటికైనా అరికట్టకపోతే యువత భవిష్యత్తు అంధకారం అవుతోంది.

సరదాగా మొదలయ్యే ఈ అలవాటు, చివరికి బానిసగా మార్చుకుంటుంది.

డ్రగ్స్ కోసం అసాంఘిక, అరాచక, హింసాత్మక నేరాలు చేసేందుకు కూడా బాధితులు వెనకాడరు.

స్నేహితులు, బాంధవ్యాలను మరిచి ఒంటరిగా కుంగిపోయి. చివరికి ఆత్మహత్యలకు కూడా దారితీసే అవకాశాలు కూడా ఎక్కువ తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పట్ల ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి.

ఏ పాపం ఎరుగని పసిపిల్లలకు చాక్లెట్స్, బిస్కెట్స్ రూపంలో డ్రగ్స్ వారికి చేరుతున్నది, ఇలా అలవాటు పడ్డ విద్యార్థులు, యువతలో అనేక మార్పులు వస్తున్నాయి, తల్లిదండ్రులను గాని, పెద్దలను గాని, మహిళలను గాని గౌరవించే పరిస్థితి కరువవుతున్నది డ్రగ్స్ కు అలవాటు పడ్డం కారణంగా దొంగతనాలు అలవాటు పడడం డబ్బుల కోసం దాడులకు పాల్పడడం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారి తిరోగమన వైపు వైపు అడుగులు వేస్తున్నారు. ఇది ప్రస్తుత సమాజానికి చాలా ప్రమాదకరంగా మారబోతుంది. మాదకద్రవ్యాల వాడకం కారణంగా యువత భవిష్యత్తు నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య గుర్తించి ఓ యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడదాం అనే నినాదంతో యువతను చైతన్యం అభినందనీయం అని కలెక్టర్ అన్నారు.

## బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా : బర్రె జహంగీర్

# కేంద్ర బడ్జెట్ లో జిల్లాకు నిధులు కేటాయించలేదని కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం...



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:

జూలై 26 జన సముద్రం న్యూస్

కేంద్రంప్రవేశపెట్టినబడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రం తోపాటు యాదాద్రి భువనగిరి జిల్లాకు సైతం తీవ్రమైన అన్యాయం జరిగిందని" బర్రె జహంగీర్ మాజీమున్సిపల్ చైర్మన్ దుయ్యబట్టారు. తెలంగాణపై కేంద్రానికి ఉన్న వైఖరిపై కాంగ్రెస్ పార్టీ నాయకులతోకలిసిభువనగిరి మున్సిపల్ పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద సేవాదళ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం బడ్జెట్ కేటాయింపు విషయంలో ఏపీకి న్యాయం చేశారని, తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రాష్ట్రంపైవివక్షచూపడందురదృష్టకరమ న్నారు. నేడు రాష్ట్రంలో రైతులకు ఏకాకాలంలో ఒకే దఫాలో రుణమాఫీ చేసి, రైతాంగానికి సాగునీరు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రుపొందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మని అన్నారు. గత పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రం ఆగమైంది. రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు కేంద్రానికి మొర పెట్టుకున్నా పెడచెవిన పెట్టిందని. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయిస్తే జిల్లాకుమేలుజరిగేదని. ఈసారిబడ్జెట్కేటాయిస్తారేమో నని చూసిన తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నిరాశే మిగిల్చిందని, ప్రస్తుతం కేంద్ర బడ్జెట్పై ప్రజలకు ఎదురుచూపులే తప్పా జిల్లాకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. నేడు బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్పై అన్నివర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్,జిల్లాSCసెల్అధ్యక్షులుదర్గాయిహరిప్రసాద్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట గిరీష్ గౌడ్,హీరే కార్ శ్రీనివాస్,డాకూరి ప్రకాష్,గ్యాస్ చిన్న,కొల్లూరి రాజు,కాకునూరి మహేందర్,DN చారి,సిరిపంగ చందు,ఉపేందర్,ఏండి సైఫ్,కుచ్చుల రాజు,మహంకాళి సురేష్,నాకోటి రాము,తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ మెట్ట ప్రాంత రైతులను ఆదుకోవాలి




జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి జులై 25: ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం ఏజెన్సీ మెట్ట ప్రాంతాలలో పండించే పామాయిల్ ,వర్జినియా పొగాకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు ,రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందరేశ్వరి గతంలో రాజమండ్రిలో కోరినట్లు మాజీ జెడ్పిటిసి, ఉభయ పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డ మ ణి గు రవికుమార్ తెలిపారు .గురువారం జీలుగుమిల్లిలో ఆయన నివాసం వద్ద మాట్లాడుతూ పామాయిల్ కు గిట్టుబాటు ధర కల్పించాలని ,ప్రస్తుతం వర్జీనీయ పొగాకు ధరలు ఆశాజనకంగా ఉన్నట్లు ఆమెకు వివరించడం జరిగిందని తెలిపారు. వర్జినియా పొగాకు ధరలు ఇలాగే ఉండేటట్లు చూడాలని కోరమని అన్నారు. అదేవిధంగా డ్రిప్ ఇరిగేషన్ ప్రతి రైతుకు సబ్సిడీపై ఇచ్చి రైతుల అభివృద్ధికి తోడ్పడాలని ఆమెను కోరినట్లు తెలిపారు. ఎంపీ ని కలిసిన వారిలో పోలవరం ,చింతలపూడి, గోపాలపురం ఎమ్మెల్యేలు సిరి బాలరాజు, సొంగ రోషన్ కుమార్, మద్దిపాటి వెంకట్ రాజు ఉన్నారని తెలిపారు. రానున్న రోజులలో రైతు నాయకులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను కూడా కలవనున్నట్లు ఆయన తెలిపారు.

# రహదారి దుస్థితి మారేదెన్నడు...

- అధ్వాన్నంగా రహదారి
- అత్యవసర సమయాల్లో రోగులను తరలించాలంటే జడ్డీలే దిక్కు
- పరిస్థితి విషమించితే రోగుల ప్రాణాలు గాల్లోకి
- ఊరు పేరు చెబితే రామంటున్న ఆటోలు, ఇతర వాహనాలు
- అమలుకు నోచుకోని పాలకుల హామీలంటున్న గిరిజనులు
- టిప్పర్ల ద్వారా రాత్రి సమయాల్లో మట్టి తరలింపు
- మట్టి తోలకాలతో మరింత కుదేలవుతున్న రహదారి






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ జనసముద్రం న్యూస్ (జూలై 25 )

ప్రభుత్వాలు మారినా... పాలకులు మారినా... సాంకేతికత అంతకంతకు అభివృద్ధి చెందుతున్నా ఏజన్సీ ప్రాంతంలో గిరిజనుల జీవితాలు మాత్రం మారడం లేదు. వారికి మౌళిక వసతులు కల్పించడంలోప్రభుత్వాలు,పాలకులువిఫలమవుతున్నారని చెప్పవచ్చు. సెల్ఫోన్ సిగ్నల్ సైతం మారుమూల ప్రాంతాలకు విస్తరిస్తున్న నేటి రోజుల్లో మారుమూల ప్రాంతాల్లోని గిరిజనులకు కనీస అవసరాలను తీర్చడంలో ప్రభుత్వాలు, పాలకులు విఫలమవుతున్నారనిచెప్పవచ్చు.ఇందుకుఉదాహరణే ... బూర్గంపహాడ్ మండలంలోని కృష్ణ సాగర్ గ్రామం, చెరువు సింగారం రోడ్. ఈ రహదారి మీదుగా ఇదే పాంతం నుంచి రాత్రి సమయాల్లో సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కోసం మట్టి తోలకాలు సాగిస్తున్నారు.

ఈ మట్టిని తరలిస్తున్న టిప్పర్లు, లారీల వలన రహదారిమరింతగాగుంతలమయంగా మారుతుంది. ఆయా గుంతల్లో వర్షం నీరు చేరి బురదమయంగా మారి వాహనదారులు, పాదాచారులు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. ఇదే గ్రామంలోని పాఠశాలకు ఉపాధ్యాయులు ప్రతి రోజూ వెళ్ళాల్సి ఉన్నా, ఈ రహదారి పరిస్థితి చూసి అనాసక్తి కనబరుస్తున్నారు. ఈ మార్గం మీదుగా ప్రయాణించాలంటేనే ఎన్నో వ్యయ ప్రయాసలతో కూడిన పని. అత్యవసర సమయాల్లో జడ్డీలే దిక్కు.. పరిస్థితి విషమించితే అంతే సంగతులు...

చిన్నారులు, గర్భిణీలు, వృద్దులు ఎవరికైనా అనారోగ్యం సోకితే అంతే సంగతులు అన్నట్లుగా ఉంది బూర్గంపహాడ్ మండలంలోని చెరువు సింగారం రోడ్ పరిస్థితి. ఈ ఊరు పేరు చెబితే వామ్మో ఆ రోడ్డు మీదుగా మా ఆటోలు, వాహనాలు రావని ఖరాఖండిగా చెబుతున్నారంటే ఈ రహదారి పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక్కో సందర్భంలో రోగుల పరిస్థితిని బట్టి జడ్డీల ద్వారా రోగులను ప్రధాన రహదారి వరకు తరలించి, ఆ తరువాత ఏదైనా వాహనం ద్వారా ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈలోపు పరిస్థితి విషమిస్తే రోగి ప్రాణాలకే ప్రమాదమని చెప్పవచ్చు. అమలుకు నోచుకోని పాలకుల హామీలంటున్న గిరిజనులు...ఎన్నికల సమయంలో మాత్రం పాలక ప్రభుత్వంతో పాటు ప్రతి పక్ష పార్టీలన్నీ గిరిజన గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ పలు హామీలను గుప్పిస్తుంటారని, ఎన్నికలు ముగిశాక ఇటువైపు తిరిగి చూడరని కృష్ణసాగర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ పాలనలో సైతం రహదారి గురించి పలువురు అధికారులు, పాలకులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్ళి బూర్గంపహాడ్ మండలంలోని అధ్వాన్నంగా ఉన్న చెరువు సింగారం రోడ్డు సిసి రోడ్గా నిర్మించాలని ఈ ప్రాంత గిరిజనులు, ప్రజా సంఘాల నాయకులు వేడుకొంటున్నారు.

# గంగాధర్ ని పరామర్శించిన ఎడవెల్లి కృష్ణ



కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్

ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ న్యాయవాది అయితా గంగాధర్ ని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ,పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, కాంగ్రెస్ పట్టణ OBCఅధ్యక్షులు BN చారి,రూరల్ OBC అధ్యక్షులుకట్టా సోమయ్య, SC సెల్ పట్టణ అధ్యక్షులు పెంకి శ్రీనివాస రావు,రూరల్ కాంగ్రెస్ నాయకులు ఆవులమధు,మైనారిటీకాంగ్రెస్నాయకులు ఇమ్మానుయేల్, యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ అథారిటీ అభ్యర్థులు మతిన్(భద్రాద్రికొత్తగూడెండిస్ట్రిక్ట్),NSUIభార్గవ్(పాల్వంచమున్సిపాలిటీ),వీరమల్లగణేష్ (పాల్వంచ రూరల్ ) తదితరులు.

# కేంద్ర బడ్జెట్లో 25 కోట్ల పైగా ఉన్న దినసరి కూలీ ప్రజలకు తీవ్ర అన్యాయం..

## ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు



ఎల్కతుర్తి జులై 25 జనసముద్రం న్యూస్

ఎల్కతుర్తి మండల కేంద్రంలో మనదేశంలో ప్రతిరోజు కూలి పని చేస్తే గాని పూటగడవని పేదలు దాదాపుగా 25 కోట్ల పైగా ఉన్నారు కేంద్ర బడ్జెట్లో పేద కూలి వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు.

పేద ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే పథకాల్లోనే సబ్సిడీ బిల్లులో 7.8 శాతం కోత విధించారు దీని మూలంగా పేద ప్రజలకు ఇస్తున్న ఆహార సబ్సిడీపై ఎరువుల సబ్సిడీపై మరియు వంటగ్యాస్ సబ్సిడీపై కోత విధించడం వలన పేద ప్రజలకు ఆర్థిక భారం పెరుగుతుందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయినతరుణంలోవాటినిసబ్సిడీకి అందించాల్సింది పోయి ఉన్నవాటిపైనే కోత విధించి పేద ప్రజలు ఆకలితో అలమటించేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. పల్లె ప్రాంతాల్లో ఆకలిని నిరోధించగలిగిన పథకంగా గుర్తింపు పొందిన ఉపాధిహామీకిఈసారిబడ్జెట్లో సరిపడినంత కేటాయింపులు పెరగలేదు. ప్రభుత్వ విద్యారంగానికి మొత్తం బడ్జెట్లో కేవలం 2.5 శాతం లోపే కేటాయింపులు చేసి పేదలు చదువుకునే ప్రభుత్వ విద్యా వ్యవస్థ నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు.

అదేవిధంగావిద్యాప్రైవేటీకరణ యదేచ్చగా జరిగిపోవడానికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు ఈ బడ్జెట్ ద్వారా తెలుస్తుందన్నారు.

ఇది ముమ్మాటికీ పేద కూలి ప్రజలకు ఎలాంటి భరోసా లేని తీవ్ర అన్యాయం చేసిన కేంద్ర బడ్జెట్ అని ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు అన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అన్యాయం

## -బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్



యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై.25,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికితీవ్ర అన్యాయం చేసిందని బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ అన్నారు.

గురువారం ప్రకటనలో తెలిపారు.

బడ్జెట్లో విద్యారంగానికి అన్యాయాన్ని.అనంతరం వారు మాట్లాడారు.అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం7.3%ఇది గత ఓటాన్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువ.గత బడ్జెట్లో విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించింది.అది ప్రస్తుతం 21,292కోట్లు కేటాయించారు.ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య యే మాత్రం అభివృద్ధి కాదని వారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పినది.కానీ దాని ఊసు ఈ బడ్జెట్లో లేదు.ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారు.దాని గురించి చర్చే లేదు.యూనివర్శిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500 కోట్లతోఎలాసాధ్యం అవుతుంది.వీటిలో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ 200 కోట్లు పోనూ 300 కోట్లు పలహారం పంచినట్లు పంచారు.

యూనివర్శిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్శిటీలు నోచుకోవు.ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని.

రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో గురుకులపాఠశాలలుయూనివర్శిటీలువిద్యారంగానికి ఎంతో దోహదపడ్డాయని వారు అన్నారు.కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్, భవనాలు,ఖాళీల భర్తీ,మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామనిచెప్పారు.ఉస్మానియాకు1000కోట్లు,మహిళ యూనివర్శిటీఅభివృద్ధి కోసం.500 కోట్లు నిధులు నిర్వహణ,బాసర ఐఐఐటి అభివృద్ధి,అలాగే ఖమ్మం, ఆదిలాబాద్జిల్లాకేంద్రాలలోనూతన యూనివర్శిటీలు కోసంకాంగ్రెస్ హామీ ఇచ్చింది.కానీ యూనివర్శిటీలు అభివృద్ధి కోసం 500కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది.రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు.ఒక్క ఉస్మానియా యూనిర్శిటీకే 350 కోట్లుపైగానిర్వహణకుఅవసరం.కాకతీయ,మహాత్మా గాంధీ,తెలంగాణ,శాతవాహన,జెఎన్టీయుహెచ్,ఫైన్ ఆర్ట్స్,మహిళాయూనివర్శిటీ,అగ్రికల్చర్యూనివర్శిటీ, వెటర్నరీ,హార్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవు.తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటిల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్థావన లేదు.పాఠశాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ,మధ్యాహ్న భోజనం నిధులు,ఏకోపాధ్యాయ పాఠశాలలు,నూతనభవనాలు,లైబ్రరీ,ముత్రశాలలు, మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని,గురుకులాలు నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవు ఇప్పటికే రాష్ట్రంలో 800 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని,ఉన్న గురుకులాలు కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవు.పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ 7 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్నాయి.వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదన్నారు.స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసిన స్పష్టమైన నిధులు లేవు.అందుకే ఈ ప్రభుత్వం 15 % పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.3% నిధులు మాత్రమే కేటాయించారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మండలానికి ఒకటి ప్రభుత్వ జూనియర్ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు.తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి పెద్ద ఎత్తున నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేస్తోందన్నారు.

# శేరిలింగంపల్లి శాసనసభ నియోజకవర్గం లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:25)

ఈ క్రమంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా స్థానిక శాసనసభ్యులు అరికేపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు బోయినపల్లి వినోద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో సీనియర్ కాంగ్రెసు నాయకులు యం.అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు

# జూనియర్ కళాశాల సమస్య లను పరిష్కరిస్తాం

## భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



జనసముద్రం జిల్లా ప్రతినిధి ,జూలై:25:-

భువనగిరి పట్టణ లోని జూనియర్ కాలేజీ లో గల సమస్య లను త్వరగా పూర్తి చేస్తాం అని భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు ఈ సందర్భంగా వారు కాలేజీ గ్రౌండ్ ను పరిశీలించారు ఈ సందర్భంగా కాలేజీ గ్రౌండ్ లో సమస్య కళాశాల ప్రిన్సిపాల్ గారికి అడిగి తెలుసుకన్నారు తోరలో అన్ని సమస్య పరిష్కారం చస్తాం అని హామీ ఇచ్చారు.

# బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయురాలికి ఘన సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.25,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు ప్రాథమికపాఠశాలలో13సంవత్సరములుప్రధానోపాధ్యాయురాలుగా విద్య బోధన చేసి ప్రమోషన్ బదిలీపై వెళున్న కొప్పుల సునీత కి కొండమడుగు పాఠశాలలో వారు పని చేసిన కాలంలో నిరంతరం విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకిత భావంతో విద్యార్థులకు చదువు సంస్కారం పెంపొందించాలనితపనతోపనిచేసినందుకు కృతజ్ఞతలతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ కవితా స్రవంతి,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పద్మ,మాజీ సర్పంచ్ఇస్తారి,కనకబోయినరాజమల్లేష్,శ్రీకాంత్,ఉపాధ్యాయునిఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని సందర్శించి అన్ని విధాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం అధికారులదే

- పారిశుధ్యం పనులు నిర్వహించాలి.
- వర్షాకాలంలో తగు వ్యాధుల నుంచి ప్రజలనికాపాడాలి.
- ఏ మాత్రం కూడా పట్టించుకోని అధికారులు.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
అశ్వాపురం జనసముద్రం న్యూస్ జూలై 25

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామ పంచాయితీ లో వర్షాకాలం ప్రారంభమై దాదాపుగా నెల దాటినా గ్రామ పంచాయితీలోపారిశధ్యంపనులునిర్వహించకపోవడంతో పాటు ప్రధాన రహదారి కి ఇరువైపులా సైడ్ డ్రైనేజీలలో నీరు నిలువ ఉండి , ఆ నీటి లో దోమలు ,ఈగలు, పురుగులు ,చేరి భయంకరమైన దుర్వాసనతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు.గతం లో వర్షాకాలం సీజన్ వచ్చిందంటే జూన్,జూలై మొదటి వారం నుండే పారిశుధ్య పనులు,వ్యాధులు ప్రబలకుండా15 రోజులకు ఒకసారి బ్లీచింగ్ చల్లించటము,బావులలో బ్లీచింగ్ వెయ్యటం,డెంగ్యూ,మలేరియా వంటి సీజనల్ వ్యాధులు రాకుండా దోమల నివారణకు ఫాగింగ్,మట్టి రోడ్లపై డస్ట్ కానీ,గ్రావెల్ కానీ పోసి గ్రామ ప్రజల మౌలిక వసతులు కల్పించడంలో ,ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా గత ప్రభుత్వం లో పాలక వర్గం ముందుండేది.కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇటువంటి సమస్యలను పట్టించుకోవట్లేదు.కనీసం R&B రహదారి నుండి గ్రామ పంచాయితీ ఆఫీస్ వద్దకు వెళ్ళే రహదారి కూడా పట్టించుకోవట్లేదు.ఇటువంటి అంశాలను దృష్టి లో వుంచుకొని అధికారులు గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలకుండా ఇప్పటికైనా తక్షణమే పారిశుధ్య పనులు నిర్వహించాలి. వీధుల వెమ్మటి, మంచినీటి బావులలో బ్లీచింగ్ చల్లించాలి,అంతర్గత వీధులపై గ్రావెల్ కానీ,స్టోన్ డస్ట్ గాని పోపించి ,నీరునిలువకుండారహదారిసౌకర్యంకల్పించాలి.

ప్రజలు ఇబ్బందులు పడకుండా కనీస వసతులు ఏర్పాటు గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు ఈ అంశాలపై దృష్టి సారించాలని మొండికుంట మాజీ ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్ కోరారు.

# మృతదేహాలను సందర్శించి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు..



మిర్యాలగూడ పట్టణం.జులై 25.(జనసముద్రం న్యూస్):

దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన ఎర్రబోయిన కోటయ్య యాదవ్(50)తన రోజు వారి కార్యకలాపాలు నిర్వర్తించుకొని ఇంటికి వెళ్తుండగా గుంటూరు నుంచి వచ్చిన డీసీఎం అదుపు తప్పి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కోటయ్య ను ఢీ కొట్టగా అక్కడిక్కడే మృతి చెందారు,అలాగే దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన రాయికింది గోపాల్(51)సంవత్సరాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు,ఇరువురు మృతదేహాలు స్థానిక మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిమిత్తం తీసుకురాగా మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు వారి పార్థివదేహాలను సందర్శించి ప్రగడా సంతపాన్ని తెలియజేశారు,అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు.వారి వెంట డిసిఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి,మాజీ ఏఎంసీ మరియు వైస్ ఛైర్మన్ లు బైరం సంపత్,కుందూరు వీరకోటి రెడ్డి,పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్,కాశయ్య,హానిమి రెడ్డి,రామావత్ వినోద,వీరబాబు,నాగేశ్వర రావు,గోపాల కృష్ణ,ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ సమరథ్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## బడ్జెట్ ప్రతులను అందజేసిన కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



జనసముద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : శాసనసభలో ప్రవేశపెట్టనున్న 2024- 25 వార్షిక సంవత్సరం బడ్జెట్ ప్రతులను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అందజేసారు.

బడ్జెట్ ప్రవేశపెడుతున్న డిప్యూటీ సీఎం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ,స్పీకర్ గడ్డం ప్రసాద్ ,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు

### PDSU జిల్లా అధ్యక్షులు ప్రభంజనం



ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) జూలై 25

రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి నిధులు కేటాయించకుండా చిన్నచూపు చూడడం సిగ్గుచేటు అనిpdsuజిల్లా అధ్యక్షులు ప్రభంజనం తెలిపారు

**ఖానాపూర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ**

ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్య రంగానికి కేవలం 7.31% నిధులు కేటాయించడం సిగ్గుచేటు అని తెలిపారు విద్య ప్రాథమిక హక్కు అయినప్పుడు దానికి నిధులు కేటాయించకుండా ఎలా ముందుకు వెళుతుంది అని ప్రశ్నించారు

వెంటనే రాష్ట్ర బడ్జెట్ని సవరించి విద్యారంగానికి 30% నిధులుకేటాయించాలని పిడిఎస్యుగా డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు

ఈ కార్యక్రమంలో pdsu నాయకులు అరుణ్, కళ్యాణ్, రాజు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు కంటి వెలుగైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



వెల్దండ,జూలై,26(జనసముద్రం న్యూస్)

వెల్దండ మండల కేంద్రంలోని ఏవిఆర్ గార్డెన్స్ లో ఏడురోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు, ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంత నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు,ఈరోజు వరకు దాదాపు పందొమ్మిది వందల మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించామని వీరిలో ఇప్పటివరకు నూట ముప్పై ఆరు పేషంట్లకు శుక్లాల సర్జరీకి ప్రిపేర్ చేస్తున్నామని అలాగే 1100 వందలకు పైగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు,అలాగే 200 వందల పైగా పేషెంట్లను చెన్నై శంకర నెత్రాలయ బేస్ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగిందని తెలియజేశారు,అలాగే రేపటితో ముగియనున్న కంటి వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ గౌడ్,సీనియర్ నాయకులు ఫౌండేషన్సభ్యులురచ్చశ్రీరాములు,నరేందర్గౌడ్,మల్లయ్య ,రమేష్నాయక్,పర్వపాకులరమేష్,కొండల్,గణేష్,హస్సన్, మల్లేష్,శ్రీపతి,శేఖర్,శ్రీను,కళ్యాణ్,మహేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సంక్షేమ బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన పోతుగంటి నరేందర్



వెల్దండ,జూలై,26(జనసముద్రం న్యూస్)

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఎస్సీ సంక్షేమ బడ్జెట్ పై పోతుగంటి నరేందర్ హర్షం వ్యక్తం చేశారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజనరీకి అద్దం పట్టేలా బడ్జెట్ ఉంది అని అన్నారు,

అలాగే గతంలో టిఆర్ఎస్ గవర్నమెంట్ పది సంవత్సరాలు ఎస్సీ కార్పొరేషన్ నిధులు అర్హులైన దళితులకు ఇవ్వకుండా ఎస్సీ కార్పొరేషన్ నిధులన్నీ పక్కతవా పట్టించడం జరిగిందని అన్నారు,

తెలంగాణలోమొట్టమొదటిసారిగా కాంగ్రెస్ గవర్నమెంట్ రావడంతో న్యాయం జరిగిందని భావిస్తున్నాను అని అన్నారు,

అలాగేఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నరేందర్ ధన్యవాదములు తెలియజేశారు

## అప్పుల వేధింపులు తాళలేక గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



దామరచర్ల మండలం.జులై 25.(జనసముద్రం న్యూస్): దామరచర్ల మండల పరిధిలోని కొండ్రపోల్ గ్రామానికి చెందిన రాయి కింది గోపాల్ తండ్రి విష్ణుమూర్తి వయసు(54 సంవత్సరాలు) అను వ్యక్తి తనను గత కొన్ని రోజులుగా అప్పుల వాళ్ళు వడ్డీల గురించి వేధిస్తున్నారని లిఖితపూర్వకంగా రాసి 24/25 తారీకున అర్ధరాత్రి సమయంలో కొండ్రపోల్ లోని తన ఇంటి నందు పురుగులమందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు, గమనించిన కుటుంబ సభ్యులు హాస్పటల్ లో చేర్పించి చికిత్స చేయిస్తుండగా మరణించాడు,ఇట్టి విషయమై మృతుని చిన్న కొడుకు మహేష్ గౌడ్ ఫిర్యాదు మేరకు వాడపల్లి ఎస్సై ఈ రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సాగు వ్యవసాయానికి చెరువులో నీరు విడుదల

### తుమ్మల చెరువు తూములు తీసి ఆయకట్టు కు నీళ్ళు వదిలిన రైతులు, అధికారులు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం జనసముద్రం న్యూస్ జూలై 25

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని కాకతీయ కాలంనాటి తుమ్మల చెరువు లో 17.5 అడుగుల నీళ్ళు వచ్చినందున ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున గురువారం రోజునా ఆయకట్టు రైతులు, మరియు ఇరిగేషన్ అధికారుల అనుమతితో తూములు తీసి, వ్యవసాయం సాగు చేయడానికి నీళ్ళు వదలడం జరిగింది.

ఈ నీటిని మూడు కాలువలైన కుందారం,చదలవాడ, ఉరవాయ లకు నీళ్ళు వదలడం జరిగింది.ఈ నీటిని రైతులు వృథా చేయకుండా చివరి భూములకు నీళ్ళు అందేవిధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమం లో మొండి కుంట గ్రామ మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి,చెరువు నీటి సంఘం మాజీ చైర్మన్ తుక్కాని రామిరెడ్డి,ఆయకట్టు రైతులు ఆకిటి రవీందర్ రెడ్డి, పీనికేసి సుధాకర్ రెడ్డి,బద్దం వెంకట్ రెడ్డి,ముద్దం సైదిరెడ్డి, మరాసుసత్యనారాయణ,లష్కర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మధిరలో సెకండ్ హ్యాండ్ వెహికల్స్ షోరూంను పరిశీలించిన టౌన్ ఎస్ఐ సంధ్య



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 25,

దొంగ బండ్లు కొని అమ్ముతున్నట్లు సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించిన పోలీస్ సిబ్బంది సరైన పత్రాలు లేకుండా కొనుగోలు చేసిన కానీ అమ్మిన బండిని సీజ్ చేస్తామని తెలియజేశారు.

మధిరలోఇటీవలకాలంలో బైక్ దొంగతనాలు జరుగుతుండటం వలన ఈ బైకులను సెకండ్ హ్యాండ్ షో రూమ్ లోకి తీసుకొచ్చి అమ్ముతున్నారని సమాచారం మేరకు సెకండ్ హ్యాండ్ షో రూమ్ లో బైకులను పరిశీలించి వాటికి సరైన పత్రాలు ఉన్నవా లేవా అని ఈ రోజున టౌన్ ఎస్ఐ సంధ్య సెకండ్ హ్యాండ్ వెహికల్ షోరూం లను వాళ్ల సిబ్బందితో పరిశీలించటం జరిగింది.

తదుపరి సెకండ్ హ్యాండ్ షోరూం యజమాలకు ఎవరైనా అపరిచిత వ్యక్తులు బండి తీసుకువచ్చి అమ్మితే మధిర టౌన్ పోలీస్ స్టేషన్ కు వెంటనే తెలియజేయగలరు అలాగే బండి కాగితాలు లేకుండా వెహికల్స్ను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయొద్దని సెకండ్ హ్యాండ్ వెహికల్స్ షోరూం యజమానులకు తెలియజేయడం జరిగింది.

మధిరలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు పలు వీధుల్లో తిరుగుతూ ఉంటే వెంటనే టౌన్ ఎస్ఐ గారి నెంబర్ కు 8712659160 వెంటనే ఫోన్ చేయగలరని తెలియజేసినారు

ఇప్పుడు సెకండ్ హ్యాండ్ షో రూమ్ లో ఉన్న బైకులు డీటెయిల్స్ 24 గంటల లోపల సబ్మిట్ చేయాలని షోరూం యజమానులకు తెలియజేసినారు అలాగే బైక్ అమ్మిన వ్యక్తి వివరాలు ఆధార్ కార్డు జిరాక్స్ లు బండికి సంబంధించిన సరైన పత్రాలు మొత్తం కూడా 24 గంటల్లోపులో స్టేషన్కు పత్రాలు అందజేయవలసిందిగా కన్సల్టెన్సీ యజమానులకు చెప్పారు

అపరిచిత వ్యక్తులు బైక్ పై టోపీలు పెట్టుకొని సంచరిస్తే వెంటనే తెలియజేయగలరు.

## నీట్ నుంచి వైదొలుగుతున్నట్లు తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో తీర్మాణం చేయాలి

### సీఎం రేవంత్ రెడ్డికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ విజ్ఞప్తి



కరీంనగర్(జనసముద్రం న్యూస్):

వైద్య విద్య కోర్సులు చదువుకోవాలని ఆశపడే విద్యార్థులకు (నీట్) పరీక్ష రాయాలనే నిబంధనను సుప్రీంకోర్టు 2017లో ఆదేశాలు ఇచ్చిందని, నీట్ పరీక్ష ఒక ఎంట్రెన్స్ మాత్రమేనని...ఇటీవల నీట్ పేపర్ లీకేజీతో ఒక అపనమ్మకం ఏర్పడిందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నీట్ పరీక్షతో లాభం కంటే ఎక్కువ నష్టం ఉందని, తెలంగాణలో మొత్తం 54 మెడికల్ కళాశాలలు ఉండగా ఇందులో 27 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, 23 ప్రవేట్ మెడికల్ కళాశాలలు, 4మైనార్టీ మెడికల్ కళాశాలలు ఉన్నాయన్నారు. దేశంలో 706 మాత్రమే మెడికల్ కళాశాలలున్నాయని, దేశవ్యాప్తంగా లక్ష ఎంబిబిఎస్ సీట్లు ఉండగా ఇందులో దాదాపు 10 శాతం తెలంగాణలో 8265 మందివిద్యార్థులు వైద్య విద్యను చదువుతున్నారని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడంతో తెలంగాణ లో సీట్ల సంఖ్య ఎక్కువగా పెరిగిందని, కొన్ని జిల్లాల్లో ఇంకా కళాశాలలు నిర్మాణం పూర్తయితే మరిన్ని సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రాయడం ద్వారా నష్టం ఉందని, తెలంగాణ లో (పీజీ) సీట్ల సంఖ్య ఎక్కువ ఉందని, నీట్ నుంచి వైదొలుగితేనే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. నీట్ నుంచి వైదొలుగుతున్నట్లు మొన్న తమిళనాడు, నిన్న పశ్చిమబెంగాల్, ఈరోజు కర్ణాటక రాష్ట్రాలు వారి వారి శాసనసభలల్లో తీర్మానాలు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా శాసన సభలో (నీట్) నుంచి వైదొలుగుతున్నట్లు తీర్మానం చేయాలని కోరారు. తెలంగాణ వైద్య విద్యార్థులకు నష్టం జరగకుండా ఉండాలంటే తెలంగాణ రాష్ట్రం వైదొలగాలని కోరారు.

## విధ్యార్థులకు ఆరోగ్యరక్షణ పై అవగాహన



జనసముద్రంన్యూస్ప్రతినిధి మధిర జూలై 25,

మధిర మండల పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం పారా మెడికల్ సిబ్బంది తో కలిసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు దెందుకూరు హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు సీజనల్ వ్యాధులు నివారణ, వ్యక్తిగత పరిశుభ్రం గురించి పరిసరాల పారిశుద్యం గురించి దోమల నివారణ గురించి సంపూర్ణంగా అవగాహన పరిచినారు. ఈ సందర్భంగా డా. పృద్వి స్కూల్ పిల్లలకు ఆరోగ్య రక్షణ గురించి సంపూర్ణంగా అవగాహన పరుస్తూ హ్యాండ్ వాష్ పై డెమోనిస్ట్రేషన్ చేసి చూపించారు. అదేవిదంగా టైఫాయిడ్, డెంగీ గురించి పారామెడికల్ సిబ్బంది తో సంపూర్ణముగా విద్యార్థులకు అర్థం ఐయ్యే విధంగా తెలియజేసినారు. ఆరోగ్య పరి వేక్షకుడు లంకా కొండయ్య పర్యావరణం కు హాని కలిగించే వయ్యారి భామ మొక్క లు చూపించి వాటి వల్ల ఎలాంటి అనారోగ్యం మానవాళికి కలుగుతుందో వివరించారు. ఆరోగ్యవిస్తారణ అధికారి సనప గోవింద్, డెంగీ మలేరియా గురించి సంపూర్ణ ము గా వివరించారు.

ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇంచార్జి హెచ్ఎమ్ లక్ష్మణరావు ఉపాధ్యాయులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, స్వర్గం శ్రీనివాసరావు, కృష్ణ ప్రియ, అనూసూర్య , రాణి దెందుకూరు సబ్ సెంటర్ ఎఎన్ఎమ్ కె రాజేశ్వరి ఆశ కార్యకర్తలు కళ్యాణి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బీమా సౌకర్యాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### - మాజీ ఎంపీపీ చిలుక రవీందర్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి పోస్టల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లు కల్పిస్తున్న బీమా, పొదుపు సౌకర్యాలను ప్రజలు ఉపయోగించుకోవాలని పోస్టల్ వ్యవస్థను బలపరుచుకోవాలని మాజీ ఎంపీపీ చిలుక రవీందర్ పిలుపునిచ్చారు. నార్త్ డివిజన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లో ఉన్న పలు పథకాలైనఆర్డి, ఎస్బి, ఎస్ఎస్వై, టిడి, ఎప్డి ఆర్పిఎల్ఐ పిఎల్ఐ గురించి వివరించారు. ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు మేనేజర్ రాజేష్ గారు మాట్లాడుతూ పలు ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించారు వ్యక్తిగత జీవిత బీమా తీసుకున్నట్లయితే కుటుంబానికి ఆసరాగా ఉంటుందని వివరించారు ఇట్టి కార్యక్రమంలో ఐపిపిబి అసిస్టెంట్ మేనేజర్ రేవతి మెయిల్ ఓవర్సీస్ మల్లేశం శేఖర్, పోస్టల్ సిబ్బంది పలు గ్రామాల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు చొప్పదండి వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ కొత్తూరు మహేష్, తాజా మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ గొల్ల సునంద గట్టయ్య మార్కెట్ డైరెక్టర్లు ఎల్లాల ఆదిరెడ్డి జక్కుల అనిల్ మచ్చ రమేష్ మణిశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లి స్మారకార్థం స్టడీ చైర్స్ స్టడీ పాడ్స్ లైబ్రరీకి అందజేసిన కుమారులు చీపెల్లి గంగయ్య శ్రీనివాస్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చీపెల్లి గంగయ్య, చీపెల్లి శ్రీనివాస్ గార్ల తల్లి కీర్తి. శే.సీపెల్లి లచ్చమ్మ స్మారాకార్థం చొప్పదండి గ్రంధాలయానికి 10స్టడీ చైర్స్,10స్టడీ పాడ్స్ తేది:25.7.2024 రోజునాడు లైబ్రరీకి అందించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో చొప్పదండి లైబ్రేరియన్ నిర్వాహకులు బి.కిషన్ ములుమూరి రమేష్, అంజలి, సీపెల్లి నరేష్ వెల్మదాసరి అజయ్, కల్లెపెల్లి గంగరాజు, తమ్మిడి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో సెకండ్ హ్యాండ్ వెహికల్స్ షోరూంను పరిశీలించిన టౌన్ ఎస్ఐ సంధ్య



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 25,

దొంగ బండ్లు కొని అమ్ముతున్నట్లు సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించిన పోలీస్ సిబ్బంది

సరైన పత్రాలు లేకుండా కొనుగోలు చేసిన కానీ అమ్మిన బండిని సీజ్ చేస్తామని తెలియజేశారు

మధిరలో ఇటీవల కాలంలో బైక్ దొంగతనాలు జరుగుతుండటం వలన ఈ బైకులను సెకండ్ హ్యాండ్ షో రూమ్ లోకి తీసుకొచ్చి అమ్ముతున్నారని సమాచారం మేరకు సెకండ్ హ్యాండ్ షో రూమ్ లో బైకులను పరిశీలించి వాటికి సరైన పత్రాలు ఉన్నవా లేవా అని ఈ రోజున టౌన్ ఎస్ఐ సంధ్య సెకండ్ హ్యాండ్ వెహికల్ షోరూం లను వాళ్ల సిబ్బందితో పరిశీలించటం జరిగింది.

తదుపరి సెకండ్ హ్యాండ్ షోరూం యజమాలకు ఎవరైనా అపరిచిత వ్యక్తులు బండి తీసుకువచ్చి అమ్మితే మధిర టౌన్ పోలీస్ స్టేషన్ కు వెంటనే తెలియజేయగలరు అలాగే బండి కాగితాలు లేకుండా వెహికల్స్ను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయొద్దని సెకండ్ హ్యాండ్ వెహికల్స్ షోరూం యజమానులకు తెలియజేయడం జరిగింది. మధిరలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు పలు వీధుల్లో తిరుగుతూ ఉంటే వెంటనే టౌన్ ఎస్ఐ గారి నెంబర్ కు 8712659160 వెంటనే ఫోన్ చేయగలరని తెలియజేసినారు

ఇప్పుడు సెకండ్ హ్యాండ్ షో రూమ్ లో ఉన్న బైకులు డీటెయిల్స్ 24 గంటల లోపల సబ్మిట్ చేయాలని షోరూం యజమానులకు తెలియజేసినారు

అలాగే బైక్ అమ్మిన వ్యక్తి వివరాలు ఆధార్ కార్డు జిరాక్స్ లు బండికి సంబంధించిన సరైన పత్రాలు మొత్తం కూడా 24 గంటల్లోపులో స్టేషన్కు పత్రాలు అందజేయవలసిందిగా కన్సల్టెన్సీ యజమానులకు చెప్పారు

అపరిచిత వ్యక్తులు బైక్ పై టోపీలు పెట్టుకొని సంచరిస్తే వెంటనే తెలియజేయగలరు

## జన్నారం మండల పిఆర్టియు సభ్యత్వ నమోదు



జన్నారం మండల విలేకరి జన సముద్రం న్యూస్ జులై 25. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి పిఆర్టియు కృషి చేస్తుందని పిఆర్టియు జన్నారం మండల అధ్యక్షులు కట్ట రాజమౌళి అన్నారు.పిఆర్టియు రాష్ట్ర జిల్లా కమిటీ ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం జన్నారం మండలంలోని కిష్టాపూర్ పాఠశాలలోపిఆర్టియు సభ్యత్వ నమోదు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ,బెల్ట్,టై పంపిణీ



**యాదాద్రిభువనగిరిజిల్లా జులై.25,భువనగిరినియోజకవర్గ ప్రతినిధి:**

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు షూ,సాక్స్, టై,బెల్ట్ లు గురువారం సన్ రై జెస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలోట్రస్టుప్రతినిధులు సుందర్ రావు,శ్రీకాంత్, వీరారెడ్డి,బంగారు బాబు,కృష్ణ,అనిల్ కుమార్ సింగ్,ప్రభాకర్ రెడ్డి,అరుణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరస్థులు తప్పు చేయాలంటే భయపడాలి

## ప్రజలలో ధైర్యం నింపాలి, నమ్మకాన్ని పెంచాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 25

ఈ ఆరు నెలలో 146 కన్విక్షన్స్ రావడం అభినందనీయం

నేరస్తులకు శిక్షలు పడటం లో కోర్ట్ డ్యూటీ పోలీసు అధికారుల పాత్ర కీలకం.

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

కోర్ట్ లో చార్జిషీట్ వేసిన ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేయాలి.

.నేరాలకు పాల్పడితే శిక్షపడుతుందనే భయాన్ని నేరస్థులకు కలిగించాలి.






కోర్ట్ లో చార్జి షీట్ వేసిన ప్రతి కంటేస్టెడ్ కేసులో శిక్షల శాతం పెంచేందుకు కోర్ట్ డ్యూటీ పోలీస్ అధికారులు, SI ,సిఐ లు న్యాయ అధికారులతో కలిసి సమన్వయంతో కృషి చేయాలని, నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయం కలగాలని, ఆయా కేసులలో శిక్షల శాతం పెరగడం ద్వారా పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు.

కేసులు నమోదు అయి కోర్ట్ లలో చార్జిషీట్ అయిన కేసులలో శిక్షల శాతం పెంచేందుకు తీసుకోవాలసిన జాగ్రతలపై జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ IPS గారు (COD) కోర్ట్ డ్యూటీ అధికారులతో జిల్లా మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌కాన్ఫరెన్స్‌హాల్లోఈరోజు సమావేశామైయ్యారు.

**ఈ సందర్బంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..**

. నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను కట్టడి చేయాలంటే పకడ్బందీ దర్యాప్తు నిర్వహించి సరైయిన సాక్ష్యాధారాలు అయినటువంటి సాక్షుల వాంగ్మూలాలు, లేదా సాంకేతిక మరియు వైద్య అధారాలను సేకరించి వాటి సరైన పద్దతిలో కోర్టుకు సమర్పించడం ద్వారా నేరస్థులకు కోర్టులో శిక్షు విధించడం జరుగుతుంది అని తద్వారా నేరస్థుల్లో నేరాలకు పాల్పడాలంటేనే భయం కలిగే పరిస్థితి రావాలని, రానున్న రోజుల్లో నేరస్థుల నేరాలను నిరూపణ శాతాన్ని పెంపోందించాలని ముఖ్యంగా నేరస్థులకు శిక్ష పడటం ద్వారా భాధితలకు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని ఎస్పీ అన్నారు.

నేరానికి పాల్పడిన నేరస్థుడికి కనీసం ఆరునెల నుండి ఒక సంవత్సరం లోపైన శిక్షపడటం ద్వారా నేరస్థులపై తీవ్ర ప్రభావం పడుతుందని. అందరు సంబంధిత నేరం గురించి మర్చిపోక ముందే నేరస్థుడికి శిక్షను విధించడం ద్వారా నేరస్థులకు నేరాలు చేయాలంటే బయపడుతారని అన్నారు. అందుకు కోర్టు డ్యూటీ అధికారులు తగు జాగ్రతలు తీసుకోవాలని, కాంటెస్టెడ్ కేసులలో నిందితులు బాధితులను భయపెట్టడం, ప్రలోబాలకు, వత్తిడికి మరియు ఇబ్బందులకు గురి చేయడం వంటివి జరిగే అవకాశం ఉంటుందని అందుకు కోర్టు డ్యూటీ అధికారులు బాధితులతో మాట్లాడాలని, అలాంటి పరిస్థితి ఉంటే వెంటనే ఎస్ హెచ్ ఓ లకు గాని, పై అధికారులకు గాని తెలియజేయాలని సూచించారు. సాక్షుల వివరాలు నిందితులకు షేర్ చేయకుండ జాగ్రత్తపడాలని, ఏదైనా కేసు ట్రయల్స్ కు వచ్చినప్పుడు సాక్షులకు పార్ట్ -2 స్టేట్మెంట్ చదివి వినిపించాలని సూచించారు. ఏదైనా కేసు నమోదు అయినప్పుడు ఇన్వెస్టిగేషన్ అధికారులు పార్ట్ -2 స్టేట్మెంట్ వ్రాసే క్రమంలో మ్యాటర్ సాగదీయకుండా కావాల్సిన పాయింట్స్ వచ్చే విదంగా సాక్షుల మాండలిక భాష లోనే వ్రాసే టట్లు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. కేసు నమోదు అయిన మరుసటి రోజే సీజర్ ప్రాపర్టీ నీ కోర్టు లో ప్రొడ్యూస్ చేసేటట్లు చూసుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరు ప్రాపర్టీ రిజిష్టర్ ను మెయింటైన్ చేయాలనీ ఆదేశించారు. కోర్ట్ కేసు విచారణలో నిందితుల హాజరైన వివరాలు నమోదు చేయాలని

కేసులలో సాక్షులను ప్రవేశపెట్టేటప్పుడు వారికి పూర్తిగా వివరించాలని, ఎప్పటికప్పుడు సిసి నెంబర్ లను పొందేటట్లు చూసుకోవాలని, సాక్షులు, ముద్దాయి లు కోర్ట్ కు హాజరయ్యేలా చూసుకోవాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. కాంటెస్టెడ్ కేసుల ప్రతి దశను ఎప్పటికప్పుడు ఎస్సై లకు, ఇన్స్పెక్టర్ లకు తెలియజేయాలని, కోర్టు డ్యూటీ అధికారులు, లైసనింగ్ అధికారులు,ఎస్ హెచ్ ఓ లు సమిష్టిగా పని శిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. అలాగే కోర్ట్ డ్యూటీ అధికారులు బాగా పని చేస్తే అవార్డులు రివార్డులు వస్తాయని, విధులు సక్రమంగా నిర్వర్తించకపోతే మెమోలు కూడా వస్తాయని, కావున ప్రతి ఒక్కరూ బాగా పనిచేసి జిల్లా కు, పోలీస్ శాఖ మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీ తిరుపతి రావు, డిఎస్ఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్.ఐ పవన్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం. పి డి ఎస్ యు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 25




మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నిరసిస్తూ బడ్జెట్ ప్రజలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు మాట్లాడుతూ....

ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి 2,292 కోట్లు అనగా 7.36 నిధులు ప్రకటించింది. ఈ వైఖరిని పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా కార్యవర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద విద్యార్థికి ఉన్నత విద్య లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తుందని ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో పేర్కొంటూ ఈ బడ్జెట్ ప్రవేశపెట్టాడు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అందించేటువంటి గురుకులాలకు పక్కా భవనాలు లేకుండా, కనీస వసతులు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు స్కావెంజర్స్ కూడా లేరు కారణం విద్యకు సరిపడా బడ్జెట్ లేక వీరిని తీసేయడం జరిగింది. గత ప్రభుత్వంలో నేడు ప్రజాపాలకొనసాగిస్తున్నామనిపదేపదేమాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అదే తరహాలో విద్యకు అరకొర నిధులను కేవలం రాష్ట్ర బడ్జెట్లో 7.31% నిధులు కేటాయించింది. ఒకపక్క యూనివర్సిటీలలో గ్రాంటును ప్రకటించి యూనివర్సిటీలలో అన్ని రకాల సౌకర్యాలు వసతులు కల్పించాలని వుద్యామిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేవలం 500 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ఒక ఉస్మానియా యూనివర్సిటీకి 500 కోట్లు సరిపోయే పరిస్థితి ఈ రోజు లేదు అటువంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలకు ఈ గ్రాంట్ అనేటువంటిది ఎటు సరిపోని పరిస్థితి ఉంది. ఇప్పటికే గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల బకాయిల ఎనిమిది వేల కోట్లు ఉన్నాయి. వాటి గురించి ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ బకాయిలకు సంబంధించిన ఊసే లేకుండా ఉన్నది. కావున బడ్జెట్ సవరించి విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని పిడిఎస్యు జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు మాదారపు నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి రఫీ జిల్లా నాయకులు విజయ్ టౌన్ నాయకులు దిలీప్, సాయి, సంపత్, సుదీర్, కెవిన్, సన్నీ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# చట్టసభలలో, స్థానిక సంస్థలలో ముదిరాజు లకు కనీసం 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

## ముదిరాజులకు మత్స్యకార సంఘాలు ఏర్పాటు చేయాలి

జనసముద్రం న్యూస్ జులై 25



మహబూబాబాద్‌జిల్లా గార్ల మండలంలో ముదిరాజులు వారి హక్కుల కోసం పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు ముదిరాజు యువతను ప్రభుత్వం ఆదుకోవాలని మాకు రావలసిన హక్కులు మాకు కల్పించాలని పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో ఆఫీస్ కి చేరుకున్నారు.

రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న ముదిరాజులు బీసీడీలోఉండటంవలననిరాదరణకుగురవుతున్నారని ,విద్యాఉద్యోగఅవకాశాలు లేక ఆటో డ్రైవర్లుగా,తాపీ మేస్త్రీలుగా మారి జీవనం కొనసాగిస్తున్నారని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగుశ్రీనివాస్‌ముదిరాజ్ అన్నారు.

మహబూబాబాద్ జిల్లా,గార్ల మండల కేంద్రంలో బీసీ డి నుండి ఏ కు మార్చాలని ఎన్నికల ముందు అభయ హస్తం, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అన్ని అంశాలను అమలు చేయాలని కోరుతూ భారీ ర్యాలీ అనంతరం, తహసిల్దార్ రవీందర్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ, దశాబ్దాల కాలంగా రిజర్వేషన్ సౌకర్యాలకు దూరమై ఆర్థికంగా నష్టము జరిగి ఇబ్బందులకు గురవుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ సంఖ్య కలిగిన జనాభా ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం వెనుకబడి ఉన్నామని వాపోయారు. మా జనాభాలో కొంతమంది మత్స్యకార వృత్తి, తోటల పెంపకం ఇతర వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, ఇతర వృత్తులపై ఉండి అత్యంత పేదరికంలో దుర్భారమైన పరిస్థితులలో తమ జీవనాన్ని కొనసాగిస్తూ సమాజంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అత్యంత తక్కువ స్థాయిలో ఉన్నామన్నారు. ముదిరాజులను రాజకీయంగా, ఆర్థికంగా ఆదుకోవాలని, మత్స్యకార సంఘాలు ఏర్పాటు చేయాలనీ, చట్టసభ లలో, స్థానిక సంస్థలలో ముదిరాజు కులస్తులకు కనీసం యాభై శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మారబోయిన రాంబద్రం ముదిరాజ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘము చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, హాజరుకాగా గార్ల మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పందుల నారాయణ అధ్యక్షత వహించారు. గార్ల మాజీ జడ్పిటిసి ఎద్దు లక్ష్మణ్ ముదిరాజ్, చెన్నబోయిన ఆంజనేయులు ముదిరాజ్, సాదు రాములు ముదిరాజ్, పందుల రాకేష్ ముదిరాజు, గుండ్లపల్లి సతీష్ ముదిరాజ్, అయితపోయిన ఉపేందర్ ముదిరాజ్, నాయిని బిక్షమయ్య ముదిరాజ్, సమవర్తి చంద్రశేఖర్ ముదిరాజ్, ఎద్దు రాము ముదిరాజ్, అలువాల సంపత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా

యాదాద్రి భువనగిరి జిల్లా
జులై.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ భువనగిరిలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఏబీవీపీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మణికంఠ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను విడుదల చేయాలంటూ నిరసన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న రూ.7000 కోట్లస్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోసాయికుమార్,దీపిక,శివ,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు..

## ఈ సంవత్సరమే ప్రారంభిస్తాం : ఆర్థిక మంత్రి భట్టి



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 25, అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతూ ఆర్థిక మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో చాలా మందికి సొంత భూములు లేవని, దాంతో వాళ్లు రైతు కూలీలుగా జీవనం గడుపుతున్నారని ఆర్థిక మంత్రి చెప్పారు. వారి జీవితాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. అందుకే భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలుఆర్థికసాయంఅందించాలనినిర్ణయించినట్లుతెలిపారు. ఈ ఆర్థిక సాయాన్ని ఈ సంవత్సరమే ప్రారంభిస్తామని చెప్పారు.

# పోచంపల్లిలో ఘనంగా వన మహోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా
జులై.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా హరివిల్లు వెంచర్లో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే వీరారెడ్డి,వైస్ చైర్మన్ బాత్క లింగారెడ్డి,కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి,ఏఈ శ్రీరాములు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఐటియు జిల్లా తరగతులను జయప్రదం చేయాలి

## -సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు




యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలోని సుందరయ్య భవనంలో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 27,28 తేదీలలో రామన్నపేటలో జరిగే సిఐటియు జిల్లా తరగతులను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిమాయకృష్ణ,కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడ్జెట్లో గల్ఫ్ కార్మికులకు మొండి చెయ్యి

జన్నారం మండల విలేకరి
జనసముద్రం న్యూస్ జులై 25



గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపిందని గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాప అధ్యక్షుడు కే భూమయ్య ఆవేదన వ్యక్తం చేశారు గురువారం ఆయన మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్లో నిధులను కేటాయిస్తారని, ఆశించామని అయితే బడ్జెట్లో మొండి చెయ్యి చూశారని వాపోయారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు పాల్గొన్నారు.

# జన్నారం మండలంలో కిష్టాపూర్ గ్రామంలో అక్రమ కలప పట్టివేత



ఖానాపూర్ నియోజకవర్గం(జన సముద్ర న్యూస్) జూలై 25 గురువారం జన్నారం మండలంలో ఆట విశాఖ అధికారులు దాడులు నిర్వహించారు కిష్టాపూర్ గ్రామంలో మల్లేష్ అనే ఇంట్లో గురువారం అక్రమంగా నిల్వ ఉంచిన టేకు చెక్కలు స్వాధీనం చేసుకున్నారు నిల్వ ఉంచిన టేకు 8 463 రూపాయల వరకు విలువ ఉంటుందని fro సుష్మా రావు తెలిపారు పట్టుకున్న కలపను జన్నారం అటవీ రేంజ్ కు తరలించారు ఈ దాడుల్లో ఎఫ్ఎస్ఓలు మమత కిరణ్మయి స్రవంతి పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కుంభం చిత్రపటానికి మహిళల పాలభిషేకం





యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రంన్యూస్:వలిగొండమండలంవేములకొండలోని అంబేద్కర్ చౌక్ వద్ద గురువారం రైతులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 20 రోజుల నుండి తన సొంత నిధులతో వేములకొండ పెద్ద కాలువలో పూడికతీత గుర్రపు డెక్క ఆకు శుభ్రం చేసి పెద్ద చెరువులోని నీరు రావడానికి సహాయం చేసినందుకు కృతజ్ఞతలు పాలాభిషేకం చేశామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వేములకొండ రైతులందరూ పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram